76809 94755 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2019-21


కేవలం 1000 రూపాయలకే



విజయవాడ బందర్ రోడ్డులో ఏసీ మీటింగ్ హాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో 50 మందితో సమావేశాలు జరుపుకోవచ్చును. ఫోన్: 94406 62699


# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

## రంజాన్ వేళలు

| తేది | వారం | సహర్ (ఉ॥) | ఇఫ్తార్ (సా॥) |
|---|---|---|---|
| 20 -5-2019 | సోమవారం | 4.11 | 6.37 |
| 21 -5-2019 | మంగళవారం | 4.11 | 6.37 |
| 22 -5-2019 | బుధవారం | 4.11 | 6.38 |
| 23 -5-2019 | గురువారం | 4.11 | 6.38 |
| 24 -5-2019 | శుక్రవారం | 4.10 | 6.38 |
| 25 -5-2019 | శనివారం | 4.10 | 6.38 |
| 26 -5-2019 | ఆదివారం | 4.10 | 6.39 |


అమరావతి సంపుటి : 4 సంచిక : 34, పేజీలు 4, వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ ' రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 20 - ఆదివారం 26 మే, 2019

Amaravati Volume : 4 Issue : 34, Pages 4, Rate : 2.00 ANDHRA PRADESH CAPITAL'S FIRST TELUGU WEEKLY Monday 20 - Sunday 26 May 2019


వివరాలు2లో...



అప్పటి ఎన్నికల్లో త్యాగాలకు గుర్తింపు...

వివరాలు3లో...



జిల్లెట్ మెచ్చిన సిస్టర్స్

వివరాలు4లో...




మోడీ యిజం

వివరాలు4లో...




జీతం రూపాయే..

# భారత్ అత్యంత వేడి ప్రాంతం?



**రాజధాని వార్తలు, డెస్క్ :** దేశవ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 44, 45 డిగ్రీల సెల్సియస్ దాటిపోతున్నాయి. ఉత్తర తెలంగాణ, విదర్భ, మరత్వాడా ప్రాంతాల్లో ప్రజలు ఉదయం పది గంటల తర్వాత బయటకు వెళ్లాలంటేనే భయపడిపోతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, ఒంగోలు, కర్నూలు నగరాల్లోనూ ఎండలు భగ్గుమంటున్నాయి. రామగుండం, విజయవాడ, ఒంగోలు, నాగ్‌పూర్‌లో 44 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇటీవల దేశంలోనే అత్యధికంగా మహారాష్ట్రలోని బ్రహ్మపురిలో 46.4 డిగ్రీలు, ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో 46 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది.

1901 తర్వాత అత్యంత వేడి సంవత్సరం 2018 అని భారత వాతావరణ శాఖ గతేడాది ప్రకటించింది. ఈ ఏడాది అంతకు మించి దేశంలో సగటున 0.5 డిగ్రీల సెల్సియస్ అధిక ఉష్ణోగ్రత నమోదవుతుందని అంచనా. వాతావరణ సమాచారం అందించే వెబ్‌సైట్ ఎల్ డొరాడో వెల్లడించిన గణాంకాల ప్రకారం, గత శుక్రవారం భూగోళంపైనే అత్యధిక వేడి ప్రాంతంగా మధ్య భారతదేశం నమోదైంది. గ్రామీణ ప్రాంతాలతో పోల్చితే నగరాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయి. అందుకు కారణం నగరాల్లో చోటుచేసుకుంటున్న మార్పులేని నిపుణులు అంటున్నారు. దీంతో మధ్య భారత్‌లోని కొన్ని పట్టణాలు ప్రపంచంలోనే 15 అత్యంత వేడి పట్టణాల జాబితాలో చేరాయి.

**నగరాలు మండిపోతున్నాయి**

కొన్ని దశాబ్దాలుగా దేశంలోని నగరాలు, పట్టణాల్లో పెద్దఎత్తున నిర్మాణ పనులు జరుగుతుండటంతో నగరాలు ఉష్ణవాహక ప్రాంతాలుగా మారిపోతున్నాయి. స్థిరాస్తి వ్యాపారాల కోసం వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చేస్తున్నారు. దీంతో, పచ్చని చెట్లు కనుమరుగవుతున్నాయి. తారు, కాంక్రీటు రోడ్లు విస్తరిస్తున్నాయి. భారీ భవనాలు వెలుస్తున్నాయి. ఏసీల వాడకం పెరిగిపోతోంది. ఆ ఏసీల నుంచి వెలువడే వేడి గాలి కలవడంతో బయటి వాతావరణం మరింత వేడెక్కిపోతోంది. జనాభా అధికంగా ఉన్న నగరాల్లో ఉష్ణోగ్రతలు కూడా ఎక్కువగానే ఉంటున్నాయి. ఆయా నగరాలను సమీపిస్తుండగానే వేడిలో తేడా తెలిసిపోతుంది. భారీ భవనాల నిర్మాణాలతో పాటు ఇతర మార్పుల కారణంగా నగరాల్లో గాలి ప్రయాణ వేగం తగ్గిపోతోందని, దాంతో ఉష్ణోగ్రత్తలు పెరిగిపోతున్నాయని ప్రొఫెసర్ డాక్టర్. అమిత్ ధోర్డే అంటున్నారు.

"నగరాల చుట్టూ పంట పొలాలు, పచ్చని చెట్లు కనుమరుగవుతున్నాయి. తారు, కాంక్రీటు రోడ్లు విస్తరిస్తున్నాయి. అందుకే నగరాల్లో ఎండలు మండిపోతున్నాయి. మన దేశంలో కనిష్ట గరిష్ట ఉష్ణోగ్రతలు భారీగా పెరిగిపోతున్నాయని అధ్యయనంలో తేలిందన్నారు. యూరప్ దేశాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు మాత్రమే పెరుగుతుండగా, గడచిన నాలుగైదు దశాబ్దాల్లో ఇక్కడి నగరాల్లో చోటుచేసుకున్న మార్పులే అందుకు కారణం" అని డాక్టర్. అమిత్ వివరించారు. ఉష్ణోగ్రత పెరగడానికి భూతాపం (గ్లోబల్ వార్మింగ్) ప్రధాన కారణమైనప్పటికీ, నగరాల్లో వేడికి ప్రధాన కారణం కాంక్రీటు నిర్మాణాలు పెరిగిపోవడమేనని

**నానాటికీ పంట పొలాలు, పచ్చని చెట్లు కనుమరుగవుతూ, అభివృద్ధి పేరుతో ఎత్తైన భవనాలు నిర్మిస్తున్నారు. వీటిని అనుసంధానించేందుకు తారు, కాంక్రీటు రోడ్లు విస్తరిస్తున్నాయి. ఇవి పగలు వేడి పీల్చుకొని రాత్రిళ్లు ఆ ఉష్ణాన్ని వెదజల్లుతాయి దీంతో భూగోళంపై భారత్ అత్యంత వేడి ప్రాంతంగా మారిపోతోందని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మధ్య భారత్‌లోని కొన్ని పట్టణాలు ఇప్పటికే ప్రపంచంలోనే 15 అత్యంత వేడి పట్టణాల జాబితాలో చేరాయి. అభివృద్ధి పేరుతో ప్రకృతి వినాశనం జరిగితే రాబోయే తరాలు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వారు హెచ్చరిస్తున్నారు.**

- మిగతా 2 లో

# కౌంట్‌డౌన్..

**రాజధాని వార్తలు, అమరావతి :** ప్రస్తుతం 100 కోట్ల మందికి పైగా ప్రజలు మే 23... తేదీ కోసం ఎదురుచూస్తున్నారు. ఆ రోజున జరిగే కౌంటింగ్, వెల్లడించబోయే ఫలితాలు ఎలా ఉంటాయన్న ఆసక్తి అందరిలోనూ ఉంది. అటు కేంద్రం, ఇటు ఆంధ్రప్రదేశ్‌లో రెండు చోట్లా గెలుపు ఎవరిది అన్నది టెన్షన్ కలిగిస్తోంది. ఐతే... ఈ కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా పూర్తి చెయ్యాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలది. ఇప్పటికే ఏజెంట్లకు, ఎన్నికల అధికారులకు ట్రైనింగ్ క్లాసులు చివరి దశకు వచ్చాయి. ఏ అధికారి ఏం చెయ్యాలన్న దానిపై క్లారిటీ ఇచ్చారు. నాలుగు రోజుల్లో అధికారులు ఆయా జిల్లాలకు వెళ్లి... తమకు అప్పగించిన కార్యక్రమాన్ని పూర్తి చేసేందుకు ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

మే 23న ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు మొదలవుతుంది. ఇందుకోసం ఆయా నియోజకవర్గాల్లో 12 నుంచీ 14 టేబుళ్ల చొప్పున సెట్ చేయనున్నారు. అసెంబ్లీ, లోక్ సభకు వేర్వేరుగా టేబుళ్లు ఉంటాయి. ప్రతి రౌండ్‌కీ 10 నుంచీ 15 వేల ఓట్లను లెక్కించి, రౌండ్ వారీగా ఫలితాల్ని ప్రకటిస్తారు. ఇలా 18 నుంచి 30 రౌండ్లలో ఫలితాలు వెల్లడవుతాయి. మామూలుగా అయితే... మధ్యాహ్నం కల్లా ఫలితాల సరళి తెలుస్తుంది. ఈసారి ఫలితాలు కాస్త ఆలస్యం అవుతాయి. ఇందుకు కారణం వీవీప్యాట్ ఓట్ల లెక్కింపే. మధ్యాహ్నం 2 నుంచీ 4 గంటల మధ్యలో అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో ఏ పార్టీలు గెలుస్తున్నాయో తెలిసే ఛాన్స్ ఉంది. అప్పటికి ఫైనల్ రిజల్ట్స్ రాకపోయినా, ఏ పార్టీ అభ్యర్థులు ఆధిక్యంలో ఉన్నారో తెలిసిపోతుంది. తద్వారా మనం ఓ అంచనాకు వచ్చేయగలం.

ఈవీఎంలలో ఓట్ల లెక్కింపు పూర్తి కాగానే, వెంటనే లాటరీ విధానం ద్వారా ఐదు వీవీప్యాట్ యంత్రాల్లో స్లిప్పులను, ఈవీఎంలలో పోలైన ఓట్లతో పోల్చి చూస్తారు. అంటే ఈవీఎంలలో ఏ పార్టీ గుర్తుకి ఎన్ని ఓట్లు వచ్చాయో... స్లిప్పులలో కూడా ఆ పార్టీ గుర్తుకి అన్నే ఓట్లు వచ్చాయో లేదో పోల్చి చూస్తారు. లెక్క సరిపోతే అప్పుడు ఆన్‌లైన్‌లో ఫలితాన్ని ఎంటర్ చేస్తారు. ఆ తర్వాత అధికారికంగా ఓట్ల ఫలితాలన్ని ప్రకటిస్తారు.




ఈ మొత్తం ప్రక్రియ తేలిగ్గా అయిపోదు. పూర్తిస్థాయిలో అధికారికంగా ఎవరెవరు గెలిచారో ప్రకటించేసరికి రాత్రి అవ్వడం ఖాయం. అందువల్ల మనం ఈ ఫలితాల గురించి ఎక్కువగా ఆలోచించడం అనవసరం. సోషల్ మీడియా, ఛానెళ్లు ఎలాగూ ఫలితాల్ని చూపిస్తాయి. వీటికి అదనంగా ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌లో కూడా ఫలితాలు ఉంటాయి. అక్కడైనా చూసుకోవచ్చు.

# విద్యార్థులకు మానసిక బలం ముఖ్యం



**రాజధాని వార్తలు, డెస్క్ :** ఉన్నత విద్యావేత్త, విద్యార్థులకు స్ఫూర్తి ప్రధాత కేకెఆర్ అండ్ కేఎస్ఆర్ ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చైర్మన్ కె. సుబ్బారావుగారితో రాజధాని వార్తలు ఇంటర్వ్యూ..

**మీ కుటుంబ నేపథ్యం?**

గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలంలో వింజనంపాడు గ్రామంలో 1972లో జన్మించాను. మా తల్లి తండ్రులు కోయ పున్నారావు ,పద్మావతి పూర్తిగా వ్యవసాయ కుటుంబం.

**మీ విద్యాబ్యాసం ఎలా సాగింది?**

ప్రాథమిక విద్య వింజనంపాడు ఎలిమెంటరీ బడిలో తర్వాత విద్య మా ఊరిలో ద్వితీయ విద్య లేకపోవడం వల్ల 10వ తరగతి వరకు ఆనంతవరపాడు మూడు కిలోమీటర్లు నడుచుకుంటూ లేదా సైకిల్ తొక్కుకుంటు వెళ్లి చదువుకునేవాడిని. హిందు కాలెజ్‌లో ఇంటర్ విద్యని అభ్యసించను. డిగ్రీ జె.కె.సిలో మంచి మార్కు లతో ఉత్తీర్ణత సంపాదించాను. గుజరాత్‌లో ఎం.ఎస్.సి పూర్తి చేసి యూనివర్సిటీ గోల్డ్ మెడలిస్ట్‌గా బయటకు రావడం జరిగింది.

**మీ కుటుంబంలో ఎవరైనా విద్యావంతులు ఉన్నారా?**

లేదండి , ఎవరు లేరు మా నాన్న గారు కోరిక ఎపుడు నేను నా తమ్ముడిని ఒకరిని డాక్టర్‌ని మరొకరిని ఇంజినీర్‌ని చేయాలని కోరిక ఉండేది. ఆర్థిక ఇబ్బంధులు వల్ల అది నెరవేరలేదు.

**మీ నాన్న గారి కోరిక ఏమో కాని మీకు ఏమైనా కోరిక ఉందా?**

మొదటి నుండి కూడా నాకు బాగా పేరు తెచ్చుకోవాలని ఉండేది. ఫ్యామిలీ మొత్తం మొదటి విద్యావంతుడిని నేనే కాబట్టి పెద్దగా రోల్ మోడల్ కూడా ఎవరు లేరు.

**ఇంజనీరింగ్ కాలేజ్ మొదలు పెట్టాలని పునాది ఎక్కడ పడింది?**

1996 నుండి 2003 వరకు జె.కె.సి కాలేజీలో లెక్చరర్‌గా పనిచేశాను. 2003లో కాలేజీ మానేసి జి. ఎస్.ఆర్ రెసిడెన్షియల్ కాలేజీ కి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హోదాలో జాయిన్ అయ్యాను. జి. ఎస్.ఆర్ గారు ఎప్పటినుండో బాగా పరిచయం అవటం వల్ల మరియు ఆయన దగ్గర నేను చదవకున్నాను. 2007 దాకా కాలేజీ ని బాగా అభివృద్ధి చేయడం జరిగింది. 2006 లో మొదటి బీజం పడింది మా అన్నయ్య శేఖర్ అవంతి కాలేజీలో అప్పటికే పనిచేస్తూ వున్నారు అతను ఒక ప్రతిపాదన పెట్టారు మనం కూడా ఇంజనీరింగ్ కాలేజ్ పెట్టొచ్చు అని చెప్పారు. మన స్థాయికి అది సరిపోదు అనుకున్నాం కానీ మెల్లిగా దాన్ని ముందుకి

- మిగతా 2 లో

# తెనాలిలో "భార్యా భర్తల బ్రేకప్!" లఘుచిత్రం తొలి ప్రదర్శన

**రాజధాని వార్తలు, డెస్క్ :** తెనాలి పట్టణం కళలకు కాణాచి, ఆంధ్రా పారిస్‌గా ప్రసిద్ధి పొందిన పట్టణం. తెనాలిలో వాస్టిట్యూడ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, రాజధాని ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమం అశేష ప్రేక్షకులను విశేషంగా ఉర్రూతలూగించింది. సత్తెనపల్లిలో డి.సి.టి.ఓగా పని చేస్తున్న తెనాలి వాస్తవ్యులు కె.శ్రీనివాస ప్రసాద్, తెనాలి డబుల్ హార్స్ మినపగుళ్ళు అధినేత మునగాల శ్యామ్, తెనాలి పట్టణ రంగస్థల కళాకారుల సంస్థ ప్రధాన కార్యదర్శి ఎమ్. సత్యనారాయణ శెట్టి ఈ సాంస్కృతిక కార్యక్రమాన్ని సంయుక్తంగా సమర్పించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ముందుగా ప్రముఖ కూచిపూడి నర్తకి 'నవరస భారత నాట్య మయూరి' బిరుదాంకితురాలు కుమారి ప్రజ్ఞ ఆలపాటి – సరస్వతీ శబ్దం, అన్నమయ్య కీర్తన 'అలరులు కురియగ,' మహిసాసుర మర్దని అంశాలను తన నాట్య సోయగాలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసి, వారి కరతాళ ధ్వనులను అందుకొంది. అనంతరం వాస్టిట్యూడ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ సమర్పణలో రాజధాని ప్రొడక్షన్స్ హుస్సేన్ ఖాన్ నిర్మాతగా గుమ్మడి ప్రేమ్‌చంద్ దర్శకత్వంలో నిర్మించిన "భార్యా భర్తల బ్రేకప్!" లఘు చిత్రం ప్రదర్శన జరిగింది.

ఇందులో ప్రధాన పాత్రలో గుమ్మడి నాగేశ్వరరావు, హీరో హీరోయిన్లగా శ్రీవాత్సవ్ లవకుమార్, కుమారి ప్రజ్ఞ ఆలపాటి, మరో పాత్రలో కుమారి మెహరున్నీసా బేగం నటించారు. విజయవాడలో ఉన్న వ్యూస్ స్టూడియోలో ఈ చిత్రానికి పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు నిర్వహించారు. "భార్యా భర్తల బ్రేకప్!" లఘు చిత్రం ప్రేక్షకుల కరతాళ ధ్వనులను, ప్రశంసలను అందుకుంది.

అనంతరం జరిగిన సభా కార్యక్రమానికి తెనాలి పట్టణ రంగ స్థల కళాకారుల సంఘం అధ్యక్షులు షేక్ జానీ బాషా అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి కె.వి.ఎస్.కె.ఎస్ పాపారావు, విశిష్ట అతిథిగా ప్రసిద్ధ రచయిత, 'భార్యా భర్తల బ్రేకప్!' లఘు చిత్రానికి కథను అందించిన దగ్గుమాటి పద్మాకర్, ఆత్మీయ అతిథులుగా ఎమ్. సత్యనారాయణ శెట్టి, కె.శ్రీనివాస్ ప్రసాద్, నిర్మాత, రాజధాని వార్తలు వార పత్రిక సంపాదకులు, ప్రచురణ కర్త హుస్సేన్ ఖాన్, తెలుగు షార్ట్‌ఫిలిమ్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.కె.ఎన్.ఎస్ ప్రసాద్, డి.వి.రాజు, యస్.సాంబశివరావు, అయినాల మల్లేశ్వరరావు, ఆరాధ్యుల కన్నా సభను అలంకరించారు. సభా కార్యక్రమంలో మొదటగా ప్రసిద్ధ కూచిపూడి నర్తకీమణులు ప్రజ్ఞ ఆలపాటి, ప్రఖ్య ఆరాధ్యుల సభను అలంకరించిన అతిథులను అందరినీ పుష్పగుచ్ఛాలతో, శాలువాలతో సత్కరించారు. ఆ తర్వాత "భార్యాల భర్తల బ్రేకప్!" లఘు చిత్రాన్ని నిర్మించిన పి. హుస్సేన్ ఖాన్, సహకార దర్శకుడు దూపాటి తిరుమలేశ్వర రావులను యం సత్యనారాయణ శెట్టి, పాపారావు; నటి మెహరున్నీసా బేగాన్ని సత్యనారాయణ శెట్టి, ప్రసాద్, పాపారావు; ఛాయగ్రహకుడు హరీష్ పామర్తిని డి.వి.రాజు, ఆరాధ్యుల కన్నా; మేకప్ నాగేశ్వరరావును డి.వి.రాజు, పద్మాకర్, ప్రసాద్; హీరోయిన్ ప్రజ్ఞను, చిత్ర దర్శకులు గుమ్మడి ప్రేమ్‌చంద్‌ను అతిథులందరూ పుష్పగుచ్ఛాలతో,



"భార్యా భర్తల బ్రేకప్!" దర్శకుడిని సన్మానించిన చిత్ర బృందం, అతిధులు



నిర్మాత హుస్సేన్ ఖాన్‌ను సన్మానిస్తున్న తెనాలి పట్టణ రంగస్థల కళాకారుల సంస్థ ప్రధాన కార్యదర్శి ఎమ్. సత్యనారాయణ శెట్టి పాపారావు

శాలువాలతో సత్కరించారు. ఈ లఘు చిత్రంలో ప్రధాన పాత్ర ధారి గుమ్మడి నాగేశ్వరరావు, చిత్ర హీరో శ్రీవాత్సవ్ లవకుమార్ కార్యక్రమానికి అనివార్య కారణాల వలన హాజరుకాలేదు. గుమ్మడి నాగేశ్వరరావు ప్రసిద్ధ గుణ చిత్రనటులు కీర్తిశేషులు గుమ్మడి వేంకటేశ్వరరావుకు స్వయానా తమ్ముడి కుమారుడు. ఈ కార్యక్రమానికి గుమ్మడి గారి పెద్ద కుమారై విజయ హాజరుకావడం విశేషం. సభాధ్యక్షులు జానీబాషా మాట్లాడుతూ "భార్యా భర్తల బ్రేకప్!" లాంటి మంచి సందేశాత్మక లఘు చిత్రాన్ని నిర్మించిన హుస్సేన్ ఖాన్‌ను మంచి అభిరుచిగల నిర్మాతగా పేర్కొంటూ భవిష్యత్తులో మరిన్ని మంచి చిత్రాలను

- మిగతా 3 లో

# బీజేపీకి చెక్ తప్పదు



**రాజధాని వార్తలు, డెస్క్ :** దేశంలో సార్వత్రిక ఎన్నికలు ముగింపుదశకు వస్తున్నాయి. ఈ నెల 19న చివరిదైన ఏడవ దశ పోలింగ్ 8 రాష్ట్రాల్లోని 59 నియోజకవర్గాల్లో జరుగనుంది. ఇప్పటివరకూ జరిగిన ఆరుదశల ఎన్నికల్లో బీజేపీ ఆశించినన్ని స్థానాలు వచ్చే పరిస్థితులు కనిపించలేదన్నది రాజకీయ పరిశీలకుల అంచనా. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఈసారి బీజేపీకి దిమ్మతిరిగేలా ఒక కుదుపునివ్వబోతున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు. బీజేపీకి నష్టం వచ్చే సీట్లన్ని ముస్లింల వల్లే అని చెబుతున్నారు. యూపీలో నిరాశజనక ఫలితాలు చోటుచేసుకోబోనుండటంతో కేంద్రంలో తిరిగి అధికారాన్ని చేజిక్కించు కోవాలన్న బీజేపీ కలచెదిరి కథ మారిపోతున్నది. బీజేపీకి అనుకున్న మెజారిటీ లోక్‌సభ స్థానాలు లభించే పరిస్థితులు లేకపోవడంతో ఆ పార్టీ పీకల్లోతు నిరాశ నిస్పృహల్లో వుంది. 17వ లోక్‌సభకు జరుగనున్న ఏడవ దశ పోలింగ్‌లోనూ బీజేపీ నిరాశా నిస్పృహలు బహిర్గతం కానున్నాయి. చివరి దశ పోలింగ్ జరుగనున్న 59 నియోజకవర్గాల్లో యూపీఏకే ఉజ్వలావకాశాలు కనిపిస్తున్నాయి. అయితే, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 272 మంది సభ్యుల సంఖ్యకన్నా ఎన్డీఏ–యూపీఎలకు తక్కువగా వచ్చే అవకాశాలే ఎక్కువగా ఉన్నట్లు పరిశీలకులు నిశ్చితాభిప్రాయం. భారత జాతీయ కాంగ్రెస్ (ఐఎన్‌సీ), ఎన్డీఏ, యూపీఏ వెలుపల వున్న పార్టీలు, కూటమిలకే బాగా లబ్ధి చేకూరే పరిస్థితులు వుండటంతో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుకు అవే కీలకం కానున్నాయి. ఇప్పటి వరకూ జరిగిన ఆరుదశల పోలింగ్‌లలో ఓటింగ్ ధోరణులు బీజేపీకి ఓటింగ్ శాతం వాటా తగ్గడం మాత్రమే కాకుండా, స్థానాలు కూడా సుమారు 160కే పరిమితం కాగలవని, మొత్తంగా చూస్తే ఎన్డీఏ మిత్రపక్షాలకు 194 స్థానాలకు మించి రావన్న సూచనలు స్పష్టంగా కనిపిస్తుండటంతో బీజేపీ వర్గాల్లో కలవరం ప్రారంభమైన సంకేతాలు వెలువడుతున్నాయి. ఐఎన్‌సీకి 115 స్థానాలు మించకపోవచ్చునని, దాంతో యూపీఏ సంఘటనకు 156 స్థానాల వరకు వచ్చే అవకాశాలు వున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటివరకూ 484 స్థానాల్లో జరిగిన ఎన్నికల్లో ఎన్డీయేతర, యూపీయేతర ప్రాంతీయ పార్టీలు 134 స్థానాల్లో విజయం సాధించవచ్చని అంచనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 19న ఆఖరి దశ ఎన్నికలు జరుగనున్నాయి. బీహార్‌లో ఏడవదశ పోలింగ్ జరుగనున్న ఎనిమిది నియోజకవర్గాల్లో హోరాహోరీ పోటీ జరుగనుంది. ప్రస్తుత ఎంపీ బాలీవుడ్ దిగ్గజం శత్రుఘ్న సిన్హా బీజేపీ నుంచి

- మిగతా 2 లో

# అప్పటి ఎన్నికల్లో త్యాగాలకు గుర్తింపు...

**ఎన్నికలు రాను రాను చాలా ఖరీదైన వ్యవహారంగా మారుతున్నాయి. సామాన్యులకు ఏమాత్రం అందుబాటులో లేకుండా పోతున్నాయి. ఆయాపార్టీలు గెలుపు గుర్రాలకు మాత్రమే టికెట్లు ఇవ్వడం మామూలు విషయంగా మారింది.ఇలాంటి పరిస్థితుల్లో ఏపీలో మొదటి ఎన్నికల ప్రచారం ఎలా జరిగింది ? ఎటువంటి అభ్యర్థులకు టికెట్లు కేటాయించేవారు అనే విషయాలను ఆరుదశాబ్దాల కిందట 1952లో పోటీ చేసిన అభ్యర్థుల నుంచి తెలుసుకుందాం..**

**రాజధాని వార్తలు డెస్క్ :** స్వాతంత్ర్యం లభించిన తర్వాత దేశంలో తొలిసారిగా సార్వత్రిక ఎన్నికలు 1952లో జరిగాయి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న ప్రాంతం అప్పట్లో ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో ఉండేది. ఆ తర్వాత 1953లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. 1956లో హైదరాబాద్ రాష్ట్రంతో కలిసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రూపుదాల్చింది. 2014లో తెలంగాణ నూతన రాష్ట్రంగా ఆవిర్భావం తర్వాత నవ్యాంధ్రప్రదేశ్ అసెంబ్లీకి ప్రస్తుతం రెండోసారి ఎన్నికలు జరుగగా, ఈనెల 23న ఫలితాలు వెల్లడికానున్నాయి.



మొదటి సారి వేదికపై మాట్లాడుతున్న చిట్టూరి ప్రభాకర్

## సైకిల్‌పై ప్రచారం

**మూడు అసెంబ్లీల్లో సభ్యుడు చిట్టూరి**



ఉమ్మడి మద్రాస్ రాష్ట్ర అసెంబ్లీకి 1952లో జరిగిన ఎన్నికల్లో రాజమండ్రి నుంచి సీపీఐ తరఫున చిట్టూరి ప్రభాకర్ చౌదరి పోటీ చేశారు. ఆయన వయసు ప్రస్తుతం 96 సంవత్సరాలు. ఆయనకు ఉమ్మడి మద్రాస్ రాష్ట్ర అసెంబ్లీలోనూ, ఆ తర్వాత 1953లో ఆంధ్రరాష్ట్ర అసెంబ్లీ కర్నూలులో ఏర్పాటు చేసిన సమయంలోనూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా హైదరాబాద్ అసెంబ్లీలోనూ ఆయన సభ్యుడిగా ఉన్న ఘనత ఆయనదే. తొలి సాధారణ ఎన్నికల్లో పోటీ చేసినప్పటి అనుభవాలను చిట్టూరి ప్రభాకర్ చౌదరి తెలుపుతూ అప్పటి ప్రచారం సైకిల్‌పైనే జరిగేదని, రాజమండ్రిలో సైకిల్‌ను నడిపిస్తూ ప్రచారం చేశావాళ్లమని దూర ప్రాంతం వెళ్లవలసి వస్తే బస్సులో వెళ్లి ప్రచారం చేశామని చెబుతారు. మొదటి సారి ఎన్నికల్లో పోటీ చేయడానికి సీపీఐ అవకాశం ఇవ్వగా డిపాజిట్ కట్టడానికి రూ. 250 లేవని, అవి మా అమ్మ ఇచ్చిందని ఆయన వెల్లడించారు. అప్పట్లో ఎన్నికల ఖర్చు చాలా తక్కువని, ప్రజల ఆదరణ ఎక్కువన్నారు.

## గోడలపై బొగ్గు రాతలు

**రుద్రరాజు**



తమ నినాదాలు, విధానాలు అన్నీ బొగ్గుతో గోడలపై రాసేవాళ్లమని తొలి సాధారణ ఎన్నికల్లో ఓటరుగానూ, ఆ తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో సభ్యుడిగానూ పనిచేసిన రుద్రరాజు సత్యనారాయణ చెప్పారు. తొలిసారిగా 1962లో మొదటి సారి పార్టీ టికెట్ ఇచ్చింది. నర్సాపురం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేశాను. కానీ, 4,500 ఓట్ల తేడాతో పరకాల శేషావతారం (పరకాల ప్రభాకర్ తండ్రి) చేతిలో ఓడిపోయాను. మళ్లీ అదే నియోజకవర్గం నుంచి 1967లో సీపీఎం తరఫున పోటీ చేసి 5 వేల ఓట్ల ఆధిక్యంతో గెలిచాను. నాకు ఎన్నికల ఖర్చు రూ.10,000 అయ్యింది. అప్పట్లో ప్రజలు, నాయకులు కూడా చాలా సాధారణంగా ఉండేవారు. ఇప్పుడు ఆర్భాటాలు పెరిగాయి. కులం, మతం, ప్రాంతీయ వాదనలు పెరగడం నాకు ఆందోళన కలిగిస్తోంది" అని రుద్రరాజు సత్యనారాయణ వివరించారు.

## అప్పటికీ, ఇప్పటికీ పోలికే లేదు

**అన్నపూర్ణ**



తొలి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న అన్నపూర్ణ ఆనాటి పరిస్థితులను వివరించారు."పెద్ద పెద్ద నాయకులు సభలు నిర్వహిస్తున్నారంటే ఎంత దూరమైనా కాలి నడకన వెళ్లేవాళ్లం. పేపర్లు, టీవీలు లేవు కాబట్టి వాళ్లు చెప్పింది వినడమే. నాయకులు ఎడ్ల బండ్లు కట్టుకుని ప్రచారానికి వచ్చే వారు. ఇప్పుడు పరిస్థితులు బాగా మారిపోయాయి. 1930, 1940ల నాటితో పోలిస్తే ఇప్పుడు పోలికే లేదు. అప్పట్లో నాయకులకు ఓట్లేసి గెలిపించినందుకు జనాలకు సేవ చేసేవారు. ఇప్పుడు అన్నింటా అవినీతి పెరిగిపోయింది" అంటూ ఆమె తన జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు.

## నాయకులంటే గౌరవం

**నటుడు జిత్ మోహన్ మిత్రా**



"అప్పట్లో నాయకులపై జనాలకు బాగా గౌరవం ఉండేది. సేవా భావంతో రాజకీయాల్లోకి వచ్చేవారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు, జనతా పార్టీల వారికి కూడా ఒకరంటే ఒకరికి గౌరవ భావం ఉండేది. ఎన్నికలు హుందాగా జరిగేవి. ఓటు విలువ చాలామందికి తెలిసేది కాదు. నిరక్షరాస్యత కారణంగా ఓటింగ్ శాతం కూడా తక్కువ నమోదయ్యేది. కానీ, ఇప్పుడు అది పెరుగుతోంది. అయితే ప్రజల్లో ఇప్పుడు త్యాగాలకు విలువ ఉండడం లేదని" అని ఆయన అభిప్రాయపడ్డారు.

– బోస్

# రాజధాని వార్తలు కలం

## టెన్షన్... టెన్షన్...

ఎన్నికల్లో ఎవరు విజయం సాధిస్తారు అన్న విషయంలో 130 కోట్ల భారతీయ జనాభా మే 23 కోసం ఉత్సుకతో ఎదురు చూస్తున్నారు. అయితే రాజకీయనాయకుల పరిస్థితి మరింత గందరగోళంలో ఉంది.ఎన్నికల ప్రచారంలో శారీరక ఒత్తిడికి గురైన రాజకీయ నాయకులు పోలింగ్ అనంతరం ఎన్నికల ఫలితాలపై మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. పైకి ఎవరికి వారు మాదే గెలుపని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నప్పటికీ లోపల మాత్రం నానా హైరానాకు గురవుతున్నారు. ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం వారి ప్రవర్తనా తీరులో వచ్చిన మార్పులే.. పోలింగ్‌కు ఫలితాలకు మధ్య 43 రోజులు ఉండటం వారిని భరించరాని టెన్షన్‌కు గురిచేస్తుందన్న వాస్తవాన్ని కాదనలేం..

ఐదేళ్లల్లో ఒక్కసారి కూడా పత్రికా సమావేశం ఏర్పాటు చేయని ప్రధాని మోడీ శుక్రవారం బీజేపీ జాతీయ అధ్యక్షుడితో కలసి సమావేశాన్ని నిర్వహించడం, దేశంలోని 543 లోక్‌సభ స్థానాల్లో బీజేపీ 300 సీట్లు కైవసం చేసుకుంటుందని చెప్పడం ఒత్తిడిలో భాగమనే చెప్పాలి. ఏనాడు దేశ ప్రజల విషయమై మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఏ విషయం చెప్పని ఆయన,ఏకపక్షంగా ఉండే రేడియో కార్యక్రమం మన్‌కీబాత్ మాత్రమే మాట్లాడే మోడీ, ఇంతకుముందులా బీజేపీ అధికారం చేజిక్కించుకోవడం అంతసులభం కాదన్నది గ్రహించి, ఈ రకం గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. వాస్తవానికి ఉత్తరాది రాష్ట్రాల్లో బీజేపీ వ్యతిరేక పవనాలు బలంగా ఉన్నాయి. ఇప్పటికే ఐదురాష్ట్రాలు బీజేపీ నుంచి జారుకున్న విషయం తెలిసిందే. విభజన రాజకీయాలతో అంతర్జాతీయ ఖ్యాతి గడించిన బీజేపీ ( టైమ్ పత్రిక పేర్కొంది) గాడ్సే దేశ భక్తుడు అని చెప్పిన సాధ్వి ప్రజ్ఞా సింగ్‌ను క్షమించబోనని చెప్పడం మానసిక ఒత్తిడే..ఆమెకు మద్దతుగా పోస్టులు పెట్టిన అనంతకుమార్ హెగ్డే, మరో ఎంపీ కాతీలాల్‌పై కూడా చర్యలకు ఉపక్రమించారు.

మహాత్మాగాంధీని ఫాదర్ ఆఫ్ పాకిస్తాన్‌గా బీజేపీ ప్రతినిధి అనిల్ సౌమిత్ర సోషల్ మీడియాలో వివాదాస్పద పోస్ట్ చేయడంతో చేశారు. వారం రోజుల్లో దీనిపై వివరణ ఇవ్వాలని, ఆమెను ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగిస్తున్నామని బీజేపీ ప్రకటించడం దాని డీఎన్ఏకు వ్యతిరేకం. వాస్తవానికి గాంధీ, నెహ్రూల వారసత్వంపై అనేక సార్లుమోడీ తన ఆక్రోషాన్ని వెళ్లగక్కిన విషయం మరువరానిది.

ఇదే సమయంలో సోనియాగాంధీ ఎన్డీఏ యేతర పక్షాలకు ఆహ్వానాలు పంపి చర్చించుకుందాం రండి అంటూ విందు ఇవ్వబోతున్నారు. అయితే రాహుల్ ప్రధాని అవ్వడం అంత ఈజీ కాదని తెలుసుకున్న ఆపార్టీ వర్గాలు బీజేపీని నిలువరించడమే తమ ధ్వేయమని , ఎవరు ప్రధాని అయినా తమకు అభ్యంతరం లేదని ప్రకటించడం ఆపార్టీ మానసిక స్థితికి అద్దం పడుతోంది. ఉత్తరప్రదేశ్‌లోని ఎస్పీ, బీఎస్పీలపై కాంగ్రెస్ భారీ నమ్మకాలు పెట్టుకుంది. అలాగే బెంగాల్ దీదీ మమతాబెనర్జీపై కూడా..ఇదే సమయంలో వైసీపీతో చర్చించడానికి కూడా వెనుకాడటం లేదు.. ఎన్నికల ఫలితాలకు రోజులు దగ్గర పడటంతో వారిలో ఒత్తిడి పెరుగుతోందనడానికి ఇదే నిదర్శనం.

రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు మొదటి ఈవీఎంలపై నమ్మకంలేదంటూ దేశవ్యాప్తంగా పర్యటించి తన వాదాన్ని మిత్రపక్షాలతో కలిపి పంచుకున్నారు. ఆపై ఓటింగ్ సరళిపై నియోజకవర్గాల వారీగా తమ పార్టీవారితో సమీక్షా సమావేశాలు జరిపారు. మళ్లీ మనమే అధికారంలోకి వస్తామని చెబుతున్నప్పటికీ , బేలతనం కొట్టొచ్చినట్లు కనబడుతోంది. ఈ నేపథ్యంలో ఈనెల 17న చంద్రగిరిలో రీపోలింగ్ జరపడంపై ఎన్నికల కమిషన్, రాష్ట్ర చీఫ్ సెక్రటరీలపై గరం గరం అయ్యారు. దీనిపై ధీటుగా స్పందించిన ఎన్నికల అధికారి గోపాలకృష్ణ ద్వివేదీ ప్రజాస్వామ్యంలో ఇంత అన్యాయాలు జరుపుతారా ఎస్సీ, ఎస్టీలను ఓటింగ్‌కు రాకుండా అడ్డుకుంటారా ? మావద్ద వీడియో సాక్ష్యాధారాలు ఉండటం,అవి ఆలస్యంగా మా దృష్టికి రావడం వల్లే ఈ ఎన్నికలు నిర్వహిస్తున్నాం అని చెప్పగానే మరో 19 చోట్ల ఉప ఎన్నికలు జరపాలని ఆపార్టీ నాయకులు సీఎస్‌కు, ఈసీకి విజ్ఞాపన పత్రం అందించడం కొసమెరుపు.

తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి మరణానంతరం అనేక కుళ్లు, కుట్రలు ఎదుర్కొని పార్టీని బలోపేతం చేసుకుంటూ మూడువేల కిలోమీటర్ల పై చిలుకు పాదయాత్ర చేపట్టి, ప్రజలకు చేరువైన వైసీపీ అధినేత తన గెలుపుపై దీమాగా ఉన్నప్పటికీ జనసేన వల్ల ఓట్లు చీలాయని బేజారు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశాల్లో 100 సీట్లు, ఎంపీ సీట్లు 19 గెలుస్తామన్న భరోసాతో ఉన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టడానికి కావాల్సింది 88 సీట్లు. వచ్చేవారం ఈపాటికి రాజు ఎవరో బంటెవరో తేలిపోతుంది. ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజలకు ధన్యవాదాలు..

# భారత్ అత్యంత వేడి ప్రాంతం?

(మొదటిపేజీ తరువాయి)

ప్రొఫెసర్ మానసి దేశాయ్ స్పష్టం చేశారు. కాంక్రీటు నిర్మాణాలు, తారు రోడ్లు మధ్యాహ్నం వేడిని గ్రహించి, రాత్రి విడుదల చేస్తాయి. దాంతో రాత్రి, పగలు అన్న తేడా లేకుండా నగరాల్లో వేడి పెరిగిపోతోందని ఆమె అన్నారు.

**గాలి వీచే దిశ**

గాలి ఏ దిశ నుంచి వీస్తుందన్నది ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులకు ఒక ప్రధాన కారణమని డాక్టర్ రాజన్ కేల్కర్ చెప్పారు. రాజస్థాన్ లాంటి ఎడారి ప్రాంతాల నుంచి గాలి వస్తుంటే వేడి ఎక్కువగా ఉంటుంది.'కోర్ హీట్ జోన్' గా పిలిచే తెలంగాణ, విదర్భ, మరాఠ్వాడా ప్రాంతాల్లో ఏడాది సగటుకు మించిన ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తాము ముందుగానే అంచనా వేశామని భారత వాతావరణ శాఖకు చెందిన అధికారి కృష్ణానంద్ హోసలికర్ చెప్పారు. రాజస్థాన్ లాంటి ఎడారి ప్రాంతాల నుంచి గాలి వస్తుంటే వేడి ఎక్కువగా ఉంటుంది.

**తెలుగురాష్ట్రాలకు వర్షాలు లేటే..**
**19 నుంచి 23 వరకు అధిక ఉష్ణోగ్రతలు**

ప్రతి ఏడాదికంటే ఈసారి రెండు రోజులు ముందుగానే నైరుతీ రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవులను తాకబోతున్నాయి. ప్రస్తుతం అక్కడ భారీ వర్షాలు పడుతున్నాయి. అందువల్ల రుతుపవనాలు వచ్చేందుకు అవకాశాలు మెరుగయ్యాయి. ఐతే, మనకు కూడా త్వరలోనే వానలు కురుస్తాయని అనుకోవడానికి లేదు. ఎందుకంటే ఈసారి నైరుతీ రుతుపవనాలు 6 రోజులు ఆలస్యంగా తెలుగు రాష్ట్రాల్ని పలకరిస్తాయని వాతావరణ అధికారులు అంచనా వేశారు. ఏటా రుతుపవనాలు జూన్ 1న కేరళలోకి వస్తాయి. తర్వాత ఉత్తర దిశగా వెళ్తూ జులై 15 కల్లా దేశమంతా చేరతాయి. ఈసారి అది ఆలస్యం కాబోతోంది.

మరో రెండు రోజుల్లో దక్షిణ అండమాన్, నికోబార్ దీవులు, ఆగ్నేయ బంగాళాఖాతంలోకి నైరుతీ రుతుపవనాలు రాబోతున్నాయి. సాధారణంగా మే 20న అండమాన్‌కి వచ్చే రుతుపవనాలు... ఈసారి రెండు రోజులు ముందుగానే అండమాన్‌కి రాబోతున్నాయి. ఆ తర్వాత పది రోజులకు కేరళకు రావాలి. ఐతే, అలా ఈసారి జరగదంటున్నారు వాతావరణ అధికారులు. అండమాన్‌కి ముందే వచ్చినా, ఉత్తరాది నుంచీ వచ్చే వేడి గాలుల వల్ల కేరళకు జూన్ 6న వస్తాయంటున్నారు. అంటే మన తెలుగు రాష్ట్రాలను తాకేసరికి జూన్ 8 అవొచ్చు.ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండుతూనే ఉన్నాయి. తెలంగాణలో ముఖ్యంగా నిజామాబాద్‌లో 44.4 డిగ్రీల వేడి నమోదైంది. ఆదిలాబాద్, రామగుండంలో కూడా వేడి మామూలుగా లేదు. హైదరాబాద్‌లో 43.2 డిగ్రీలు నమోదైంది. ఏపీలో కూడా ఎండలు భగ్గుమంటున్నాయి. ఈ నెల 19 నుంచీ 23 వరకూ ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. కృష్ణా, గుంటూరు, రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో వేడి పెరిగే అవకాశం ఉందనీ, 44 నుంచీ 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణశాఖ వివరించింది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలనీ, ఎండ దెబ్బ తగలకుండా చూసుకోవాలని సూచించింది.

## గూండాలను టీడీపీ కౌంటింగ్ ఏజెంట్లుగా పంపుతోంది.. : విజయసాయిరెడ్డి



**రాజధాని వార్తలు, చిత్తూరు :** చిత్తూరు జిల్లాలోని చంద్రగిరి నియోజకవర్గంలోని ఎన్ఆర్ కమ్మపల్లె, కమ్మపల్లె, పులివర్తిపల్లె, కొత్త కండ్రిగ, వెంకట్రామపురం గ్రామాల్లో 2014 ఎన్నికల సందర్భంగా ఓట్లన్నీ టీడీపీకే పడ్డాయని వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి తెలిపారు. ఒక్కఓటు కూడా వేరే పార్టీకి పడలేదనీ, ఇక్కడ రిగ్గింగ్ జరిగిందని ఆరోపించారు. తాజాగా ఈ ఐదు గ్రామాల్లో రిగ్గింగ్ జరిగిన నేపథ్యంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్నపై సత్వరం చర్యలు తీసుకోవాలని ఈసీని కోరామని విజయసాయిరెడ్డి చెప్పారు. ఢిల్లీలో ఈరోజు వైసీపీ నేతలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బుట్టా రేణుక, పండుల రవీంద్రబాబు, అవంతి శ్రీనివాస్, మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లుతో కలిసి ఈసీ ఉన్నతాధికారులతో సమావేశమైన అనంతరం విజయసాయిరెడ్డి మీడియాతో మాట్లాడారు. రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించి ఆర్వోగా ఉన్న ఓ మహిళా అధికారి మంత్రి పరిటాల సునీతకు తొత్తుగా మారిపోయారని విజయసాయిరెడ్డి విమర్శించారు. టీడీపీ కార్యకర్తగా పనిచేస్తున్న సదరు అధికారిణిని కౌంటింగ్ విధుల నుంచి తప్పించాలని ఈసీని కోరామని చెప్పారు. 'టీడీపీ నేతలు అసాంఘిక శక్తులు, గూండాలకు ట్రైనింగ్ ఇచ్చి కౌంటింగ్ ఏజెంట్లుగా నియమించడం జరిగింది. ఎక్కడైతే పోలింగ్ ఆపగలరో, ఎక్కడ లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టించగలరో, ఎక్కడ అయితే టీడీపీకి ఓట్లు తక్కువగా వస్తున్నాయో అక్కడ కౌంటింగ్ ను ఆపాలని, అల్లర్లు చేయాలని వీరికి స్పష్టమైన ఆదేశాలు అందాయి. ఈ విషయాన్ని మేం ఈసీ దృష్టికి తీసుకెళ్లామని విజయసాయిరెడ్డి వ్యాఖ్యానించారు. టీడీపీ నేతలు పంపుతున్న గూండాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని వైసీపీ శ్రేణులకు విజయసాయిరెడ్డి సూచించారు. కౌంటింగ్ సందర్భంగా ఏపీ పోలీసులకు అదనంగా కేంద్ర బలగాలను నియమించాలని మరోసారి ఈసీని ఆయన కోరారు. కలెక్టర్ ప్రద్యుమ్న, రాప్తాడు ఆర్వోపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈసీకి విజ్ఞప్తి చేశారు.

# బీజేపీకి చెక్ తప్పదు

(మొదటిపేజీ తరువాయి)

వైదొలిగి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాట్నా సాహిబ్ నియోజక వర్గంపైనే అందరి దృష్టి కేంద్రీకృతమైంది. బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రవిశంకర్ ప్రసాద్‌కు సిన్హా గట్టి పోటీ ఇస్తున్నారు. ఆయన గెలుపునకు యూపీఏ భాగస్వామ్య పార్టీలు ముమ్మరంగా కృషి చేస్తున్నాయి. ప్రస్తుత జనతాదళ్ (యు) ఎంపీగా వున్న నలంద లోక్‌సభ స్థానాన్ని యూపీఏ భాగస్వామ్య జితిన్‌రామ్ మాంజీ హిందుస్థాన్ అవామ్‌మోర్చా (హెచ్ఏఎం) దక్కించుకోనుంది. గత ఎన్నికల్లో ఈ స్థానాన్ని స్వల్ప మెజారిటీ 1.05 శాతంతో ఈ స్థానంలో జేడీ (యు) గెలుపొందింది. 2014 ఎన్నికల్లో పాటలీ పుత్ర, సాసారాం నియోజకవర్గాలను వరుసగా స్వల్పమెజారిటీ 4.14, 7.60 శాతంతో గెలుచుకున్న బీజేపీకి ఆ నియోజకవర్గాల్లో ఎదురుగాలి వీస్తున్న దని అంచనా. ఈసారి ఆ నియోజకవర్గాలను ఆర్జేడీ, ఐఎన్‌సీలు దక్కించు కొనే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.అర్రా, బక్సర్, కరాకత్ లోక్ సభ నియోజకవర్గాల్లో ఎన్డీఏ-యూపీఏ మధ్య హోరాహోరీ పోటీ నెలకొంది. చండీఘర్‌లో బీజేపీ, ఐఎన్‌సీ మధ్య నువ్వా నేనా అన్నట్లు పోటీ వుందని అంచనా. హిమాచల్‌ప్రదేశ్‌లోని మాండీ లోక్‌సభ నియోజకవర్గంలో బీజేపీ తన ప్రత్యర్థి ఐఎన్‌సీ చేతిలో ఓడిపోవచ్చని భావిస్తున్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో ఈ స్థానంలో బీజేపీ స్వల్ప మెజారిటీ 5.54 శాతంతో గెలిచింది. హమీర్‌పూర్, సిమ్లా స్థానాల్లో కాంగ్రెస్-బీజేపీ మధ్య గట్టిపోటీ నెలకిన్నట్లు భావిస్తున్నారు. జార్ఖండ్‌లో ఏడవ దశలో పోలింగ్ జరుగనున్న మూడు స్థానాల్లో బీజేపీకి గడ్డు పరిస్థితి నెలకొంది. రాజ్‌మహల్, దంకా స్థానాలను జార్ఖండ్ ముక్తిమోర్చా నిలబెట్టుకోనుంది. ప్రాంతీయ పార్టీలు, కాంగ్రెస్ మధ్య పొత్తు వుండటంతో బీజేపీ గొడ్డా స్థానాన్ని నిలుపుకోవడం కష్టమని భావించబడుతోంది.2014 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఈ స్థానాన్ని స్వల్ప మెజారిటీ 5.85 శాతంతో గెలుచుకుంది. మధ్యప్రదేశ్‌లో ఏడవ దశలో జరుగనున్న 8 స్థానాల్లో గత ఎన్నికల్లో బీజేపీ గెలిచింది. కానీ ఈసారి బీజేపీ-కాంగ్రెస్ మధ్య నేరుగా పోటీ జరుగుతోంది. ఈసారి రెండు స్థానాల్లో - రతారి, ధర్‌లను బీజేపీ కోల్పోనుంది. ఏడవ దశలో పంజాబ్‌లోని మొత్తం 13 నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగనుంది. అమృత్‌సర్, జలంధర్, లూథియానా, సంగ్రూర్ స్థానాలను కాంగ్రెస్ నిలబెట్టుకోనుంది. 2014 లోక్‌సభ ఎన్నికల్లో స్వల్పమెజారిటీలు 2.19, 1.65, 2.86 శాతంతో గెలుచుకొన్న ఆనంద్‌పూర్ సాహిబ్, భటిండా, ఫిరోజ్‌పూర్ స్థానాల్లో కాంగ్రెస్ చేతిలో బీజేపీ ఓడిపోగలదని అంచనా, ఫత్‌ఘర్ స్థానంలో ఆప్ రాంగ్రెస్ చేతిలో ఓడిపోనున్నట్లు, గత ఎన్నికల్లో కేవలం 1.42 శాతం ఓట్ల మెజారిటీతో బీజేపీ గెలిచిన హోషియార్‌పూర్ స్థానంలో ఈసారి కాంగ్రెస్ గెలుస్తుందని భావిస్తున్నారు. యూపీలో ఏడవదశలో 13 స్థానాలకు జరుగనున్న ఎన్నికల్లో బీజేపీ ఐదుస్థానాలు కోల్పోవచ్చని భావిస్తున్నారు. పశ్చిమబెంగాల్‌లో ఏడవదశలో ఎన్నికలు జరుగనున్న తొమ్మిది స్థానాల్లో గత ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ విజయం సాధించింది. ఈసారి ఆ స్థానాల్లో తృణమూల్-బీజేపీ మధ్య గట్టి పోటీ నెలకొంది. అయితే ఐదు నియోజకవర్గాలో తృణమూల్ పైచేయిలో వుంది. మిగతా నాలుగు స్థానాల్లో తృణమూల్ బీజేపీ మధ్య పోటాపోటీ నెలకొంది. చివరిదశలోనూ బీజేపీకి విజయావకాశాలు మృగ్యంగానే కనిపిస్తున్నాయి. దీంతో బీజేపీది ఈసారి గడ్డు పరిస్థితేనని స్పష్టమవుతోంది. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుకు కీలకమైన యూపీలో ఈసారి సమాజ్‌వాదిపార్టీ, బహుజన సమాజ్‌పార్టీ పొత్తుతో వాస్తవ గణనీయంగా తగ్గిపోనుం డటంతో తిరిగి అధికారంలోకి రావాలన్న బీజేపీ కలలు కల్లలుగా మిగిలిపోవటం తథ్యం.

# విద్యార్థులకు మానసిక బలం ముఖ్యం

తీసుకువెళ్ళాం.

- **మీ కె.కె.ఆర్ అండ్ కె.ఎస్.ఆర్ కాలేజీ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు?**

మా కాలేజిలో నూట డెబ్బయ్ ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది నూట ఇరవై వుంటారండి.

- **వార్డెన్ స్థాయి నుండి మూడు వందల మందికి ఉద్యోగాలు ఇచ్చారు ఈ విజయం మీకు ఎలా ఉంది?**

ఆనందం గానే ఉంటుంది,మూడు వందల మంది ఉద్యోగం కన్నా మూడు వేలమందికి ఒక మంచి కాలేజ్ పెట్టి విద్యానందిస్తునందుకు ఆనందంగా ఉంటుంది.

- **మీ కాలేజీ విజయ రహస్యం ఏంటి?**

ఉపాధ్యాయులు బోధన అంది. నేను స్వతహాగా లెక్చరర్ కాబట్టి మంచి నాణ్యత కలిగిన ఉపాధ్యాయులని నియమించాం. నాణ్యత కలిగిన మౌలిక వసతులు అందించాం.

- **ఒక విద్యార్థి కౌన్సెలింగ్‌కి వెళ్లి ఆప్షన్లు పెట్టాలంటే ఏది పరిగణలోకి తీసుకుంటారు?**

ఇవాళ్టి ధోరణి ఐతే నియామకాలు. ఏ కాలేజీలో ఎక్కువ నియామకాలు జరుగుతున్నాయి అని చూస్తారు.పెద్ద కంపెనీ వాళ్ళందరూ పెద్ద కాలేజీలకే వెళ్తాయి.

- **ఇంజనీరింగ్ మీద సౌత్ ఇండియా లో ఎందుకింత క్రేజ్ అంటారు?**

నార్త్‌లో కూడా నెను 2 ఇయర్స్ చదివాను. విద్యార్థులకు అవకాశాలు ఎక్కువుగా అందులో ఉన్నాయి కాబట్టి మరియు మన సైడ్ వ్యాపారం పైన ఆశక్తి లేకపోవడం. ఇంకో మాట ఏంటి అంటె సివిల్ సర్వీసెస్ నార్త్ ఇండియా ఎక్కువ ఆశక్తి చూపిస్తారు.

- **ఇంజనీరింగ్ సీట్స్ ఏమో లక్షల్లో ఉన్నాయి ఉద్యోగాలు అన్ని ఉన్నాయి అంటారా?**

మన కొత్త స్టేట్ లో ఇంకా పెరగాలి. కొత్త స్టేట్ కాబట్టి అవకాశాలు లేవండి. మనదగ్గర మెట్రోపాలిటన్ సిటీస్ లేవండి మంచి ప్రమాణికం ఉన్న ఇండస్ట్రీస్ లేవు.

- **తల్లితండ్రులకి మీరు ఏం చెప్పతల్చుకున్నారు?**

చదువుతో పాటుగా అదనపు నైపుణ్యత నేర్చుకోవాలి అలా చేసేవిధంగా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులాడే మరియు కాలేజి వాళ్ళదే.

- **ర్యాంకుల రేస్ లతో విద్యార్థులకు ఉపశమనం ఎప్పుడొస్తుంది అంటారు?**

అది ఇంటర్మీడియట్ విద్య నుండే స్టార్ట్ అవ్వాలి. ఇంటర్ కూడా స్కూల్స్‌గా మారిపోయాయి. గుంటూరు జిల్లా లో కార్పొరేట్ అవటం వల్ల మూడు లేదా నాలుగు కాలేజీలు మాత్రమే ఉన్నాయి. ఐతే ఇంటర్ విద్యార్థులతో పోలిస్తే కచ్చితంగా స్వేచ్ఛని ఇంజనీరింగ్‌లో చూస్తారు. భౌతిక బలంతో పాటు మానసిక బలం కూడా ముఖ్యం అని వాళ్ళకి ఎన్నో స్పోర్ట్స్‌తో పాటు కార్యకలాపాలు పెట్టడం జరుగుతుంది.

- **మీ అనుభవం ప్రకారం ఇంజనీరింగ్ విద్యార్థుల భవిష్యత్తు ఎలా ఉంటుంది అంటారు?**

కచ్చితంగా బావుంటుంది. విజ్ఞానం కోసం చదవాలి కానీ ఉద్యోగం కోసం చదవకూడదు. ఉపాధి అవకాశాలు లేనపుడు మనమే ఉపాధి అవకాశాలు ఇవోచ్చు. కానీ దానికి కావాల్సింది సబ్జెక్ట్ లో బాగా నైపుణ్యత.

- **ఇంజినీరింగ్ విద్యార్థులకు మీరు ఇచ్చే సలహా?**

మొదటి విద్యార్థులు తెల్సుకోవాల్సింది ఏంటి అంటె నీలో ఏముందో ఫస్ట్ గుర్తించాలి. దాని ఎలా బయటకు తీసుకురావాలి చదువు మాత్రమే ముఖ్యం కాదు. ని టాలెంట్ ని అస్సలు లోపలపెట్టుకోవొదు.

- **మీ జీవితంలో మీకు సంతృప్తి నిచ్చిన సంఘటన?**

లెక్చరర్‌గా మంచి సంతృప్తి నిచ్చేది వాళ్ళకి పాఠాలు చెప్పటం వల్ల విద్యార్థుల్లో ఆ ఆనందం చూసి హాయిగా నిద్రపోయేవాడిని. విద్యార్థులతో మంచి సానిత్యం ఉండేది ముఖ్యంగా నాకు సంతోషం కలిగించిన సన్నివేశం ఏంటి అంటే 2003 లో జె.కె.సి కాలేజీకి రాజీనామా చేశాను ఒక వంద మంది విద్యార్థులు వచ్చి మీరు రాజీనామా చేయడానికి వీలు లేదు ధర్నా చేస్తా మన్నారు. అది విన్నాక ఇంత మంది విద్యార్థులు అంత ఇష్టపడుతున్నారా అని చాలా సంతోషం కలిగించింది.

- **మీరు అసంతృప్తి పడిన సందర్భం ఏమైనా ఉందా?**

2012 చివరి సంవత్సరంలో విద్యార్థులకు న్యాయం చేయలేకపోయాము అని బాధ పడుతూ ఉంటాం. వాళ్ళకి సరైన నియామకాలు కల్పించలేకపోయాం అని అసంతృప్తి ఐతే ఉండేది.

– కిరణ్ కుమార్ గుంటూరు

# డ్యామ్ ఎప్పుడు పూర్తిచేస్తారో ఏపీ ప్రభుత్వం చెప్పాలి

**రాజధాని వార్తలు, అమరావతి :** దేశంలో మరే జాతీయ ప్రాజెక్టుకు లేనివిధంగా పోలవరం ప్రాజెక్టు అథారిటీని తాము తీసుకొచ్చామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కేవీపీ రామచంద్రారావు తెలిపారు. వైఎస్ రాజశేఖరరెడ్డి బతికి ఉన్నప్పుడే అనుమతులు అన్నీ వచ్చేశాయని చెప్పారు. ఈరోజు పోలవరం ప్రాజెక్టును ఆపాలనుకున్నా అది కుదరదని వ్యాఖ్యానించారు. ఓ టీవీ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన కేవీపీ రామచంద్రారావు.. ఏపీ మంత్రి దేవినేని ఉమ, ఇతర టీడీపీ నేతలు తనను విమర్శించడంపై తీవ్రంగా స్పందించారు.

'పోలవరం ప్రాజెక్టును అడ్డుకోవడం ఎవరితరమూ కాదు. ఎవరు ఎన్ని కేసులు వేసుకున్నా ప్రయోజనం ఉండదు. పోలవరం ప్రాజెక్టు ఖర్చంతా కేంద్రమే పెట్టుకోవాలని యూపీఏ ప్రభుత్వం 2014 ఏపీ పునర్విభజన బిల్లులో పెట్టింది. పోలవరం ప్రాజెక్టు అన్నది ఏపీ ప్రజల హక్కు. దాని నిర్మాణానికి కేంద్రం నిధులు విడుదల చేయాల్సింద్టి. కొందరు టీడీపీ నేతలు నేను పోలవరం ప్రాజెక్టుకు అడ్డుపడినట్లు చెబుతున్నారు. నేనేలా అడ్డుపడ్డానో వాళ్లంతా జవాబు ఇవ్వాలి. 2020లో కూడా కాఫర్ డ్యామ్ ద్వారా గ్రావిటీతోనే నీళ్లు అందించబోతున్నారు. మెయిన్ డ్యామ్ పనులు ఎప్పుడు పూర్తవుతాయో చంద్రబాబు ప్రభుత్వం చెప్పాలి. వీళ్ల చేతకానితనానికి ఇతరులను నిందిస్తే ఎలా? విజయవాడలో గత ఐదేళ్లుగా కనకదుర్గమ్మ ఫ్లైఓవర్ కట్టలేని దద్దమ్మలు అక్కడి ప్రజలను అష్టకష్టాలకు గురిచేస్తున్నారు. సీడబ్ల్యూసీ సహా పోలవరానికి అన్ని అనుమతులు తీసుకొచ్చిన నన్ను బాధ్యుడిని చేసి విమర్శిస్తున్నారు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేవీపీ రామచంద్రారావు



## శ్రీకృష్ణదేవరాయ విద్యార్థుల ప్రతిభ

**రాజధాని వార్తలు, రాయపూడి :** 2018-2019 సంవత్సర పదో తరగతి పరీక్షలలో రాయపూడి గ్రామంలోని శ్రీకృష్ణదేవరాయ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 55 మందిగాను 53 మంది విద్యార్థులు ఉత్తీర్ణలయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంబాబు తెలిపారు. పాఠశాలకు చెందిన మొదటి ర్యాంకు పఠాన్ సొహైల్‌ఖాన్ 9.5, రెండవ ర్యాంకు షేక్ రహంతున్నీసా 9.2 జీపి.ఏతో సాధించారన్నారు.



సొహైల్ ఖాన్



షేక్ రహంతున్నీసా

# జిల్లెట్ మెచ్చిన సిస్టర్స్

ఆమె

కూటికోసం కోటి విద్యలు అన్నారు పెద్దలు.. ఇతరులను మోసం చేయని ఏ విద్య అయినా సమాజం హర్షిస్తుంది. ఇందుకు ఉదాహరణగా నేహ,జ్యోతిలు నిలుస్తారు. ఉత్తరప్రదేశ్‌లోని బన్వారీ టోలా గ్రామానికి చెందిన ఈ ఇద్దరు అక్కా చెల్లెళ్లు.. 2014లో తన తండ్రి జబ్బుపడటంతో ఆయన నడిపే సెలూన్ షాపును వీరే నడిపారు. అదీ మగపిల్లల మాదిరి ..తర్వాత వారే ఈ విషయాన్ని గ్రామస్తులకు తెలపడంతో వారు కూడా హర్షించారు. అలా ..అలా బయటి ప్రపంచానికి తెలియడంతో ప్రముఖ బ్లేడ్ల కంపెనీ జిల్లెట్ వారి చదువుకు ఆర్థికసాయం చేసింది. మరిన్ని వివరాలు..






ఉత్తరప్రదేశ్‌లోని బన్వారీ టోలా గ్రామానికి చెందిన నేహ, జ్యోతి.. ఇద్దరు అక్కాచెల్లెళ్లు.. 2014లో తన తండ్రి జబ్బు పడటంతో ఆయన నడిపే సెలూన్ షాప్‌ను ఎలాగైనా కొనసాగించాలన్న ఉద్దేశంతో వాళ్లే ముందడుగేశారు. తాము అమ్మాయిలమని తెలిస్తే ఎక్కడ కస్టమర్లు రారోనని... అబ్బాయిల వేషం వేసుకొని కొన్ని రోజులు సెలూన్ షాప్‌ను నడిపారు. అలా.. తమ ఫ్యామిలీని పోషిస్తూ.. తమ చదువును కూడా కొనసాగించారు.

ఈ సోదరీలు..వాళ్ల ఆర్థిక కష్టాలు తీరాక.. వాళ్లు తాము అమ్మాయిలమని.. తన తండ్రి సెలూన్ షాప్‌ను నడపలేకపోయాడని.. అందుకే.. కుటుంబాన్ని పోషించడానికి ఈ వృత్తిని ఎంచుకోవాల్సి వచ్చిందని కస్టమర్లకు తెలిపారు. దీంతో కస్టమర్లు, ఆ ఊరి ప్రజలు కూడా వాళ్ల పనిని స్వాగతించారు.

నేహా, జ్యోతి గురించి తెలుసుకున్న జిల్లెట్ బ్రాండ్.. వాళ్ల మీద ఓ యాడ్‌ను రూపొందించింది. ఆ యాడ్ సోషల్ మీడియాలో వైరల్ కావడం.. వాళ్లు దేశమంతా తెలియడం.. నెటిజన్లు వాళ్లను పొగడ్తల్లో ముంచేయడం.. అన్నీ చకచకా జరిగిపోయాయి. అంతేనా... సినిమా సెలబ్రిటీలు, ఇతర సెలబ్రిటీలు కూడా ఆ యాడ్‌ను చూసి.. ఆ అమ్మాయిలను మెచ్చుకున్నారు.ఎప్పుడూ బయట షేవ్ చేయించుకోని మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ మొదటిసారి వీరివద్దనే షేవ్ చేయించుకొని జిల్లెట్ స్కాలర్‌షిప్‌ను అందచేశారు.

వాళ్లకు జిల్లెట్ స్కాలర్‌షిప్‌ను ప్రజెంట్ చేసిన ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో సచిన్ షేర్ చేశారు. అవి కూడా ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో ఈ ఫోటోలను షేర్ చేస్తూ.. తాను ఇంతవరకు ఎక్కడా షేవింగ్ చేసుకోలేదని.. మొదటిసారి బయట చేయించుకోవడం ఇక్కడే అన్నారు. ఆ అమ్మాయిలను కలిసి వాళ్లకు జిల్లెట్ స్కాలర్‌షిప్ అందించడం చాలా గౌరవంగా భావిస్తున్నా.. అంటూ సచిన్ వ్యాఖ్యానించారు.

## మోడీ హయాంలో
# కార్పొరేట్లకు భారీ రుణమాఫీ

**రాజధాని వార్తలు, డెస్క్ :** నెలలో మూడుసార్లకు మించి బ్యాంకు ఏటీఎం వాడితే.. ఒక్కో దానికి రూ.30 చొప్పున వసూలు చేస్తారు. మన డబ్బుల్ని బ్యాంకు ఖాతాల్లో దాచుకొని అవసరానికి డబ్బులు తీసుకునేందుకు సైతం ఛార్జీలు చెల్లించాలి. అంతేనా..బ్యాంకులో ఒక నెలలో పరిమిత సంఖ్యలో మాత్రమే డబ్బులు డిపాజిట్ చేయాలి. అలా కాకుండా ఇష్టం వచ్చినట్లుగా డబ్బులు జమ చేసినా, బ్యాంకుల నుంచి డబ్బులు వెనక్కి తీసుకున్నా, ఛార్జీల భారం తప్పదు. చెక్ బుక్ దగ్గర నుంచి బ్యాంకుకు సంబంధించి ఏ సేవ పొందాలన్నా.. అందుకు ఎంతోకొంత మొత్తాన్ని చెల్లించక తప్పదు. ఇంతలా ముక్కుపిండి సేవలకు చార్జీలు వసూళ్లు చేసే బ్యాంకులు కార్పొరేట్లకు మాత్రం ఎర్రతివాచీ పరచి, కోటానుకోట్ల ముట్టచెబుతాయి.

సామాన్యుడి వద్ద అప్పులను వసూలు చేసే విషయంలో బ్యాంకులు ఎంత కఠినంగా ఉంటాయో తెలిసిందే. సామాన్యుడు ఒక బ్యాంకులో పదేళ్ల నుంచి ఖాతా ఉన్నా.. లక్ష లోన్ కోసం వెళితే.. సవాలక్ష సందేహాల్ని తీర్చి.. పదుల సంఖ్యలో పేపర్లను సమర్పించిన తర్వాతే బ్యాంకు నుంచి డబ్బులు చేతికి అందుతుంటాయి.

సామాన్యుల విషయంలో ఇంత కచ్చితంగా ఉండే బ్యాంకులు కార్పొరేట్ సంస్థల విషయంలో ఎంత ఉదారంగా ఉంటాయన్న విషయంలో గణాంకాలు చూస్తే దిమ్మతిరుగుతుంది.ఐదేళ్ల మోడీ ప్రభుత్వ హయాంలో మొండి బకాయిల్ని తక్కువగా చేసి చూపించాలన్న అత్రుతతో బ్యాంకులు వ్యవహరించిన తీరు దిమ్మతురుగుతుంది. రుణాలు ఇచ్చేటప్పుడు సవాలక్ష సందేహాలతో తాట తీసే బ్యాంకులు అంత గుడ్డిగా రుణాలు ఎలా ఇస్తాయి? బ్యాంకులకు డబ్బులు కట్టలేమనే పెద్ద మనుషుల విషయంలో బ్యాంకులు ఏం చేశాయన్నది చూస్తే..సామాన్యులకు ఆగ్రహం కలగక మానదు.

పదేళ్ల వ్యవధిలో మొత్తంగా రూ.7లక్షల కోట్ల మొండిబకాయిల్ని బ్యాంకులు రద్దు చేస్తే.. గడిచిన ఐదేళ్లలో రూ.5.55 లక్షల కోట్ల మొండి బకాయిల్ని బ్యాంకులు రద్దు చేసింది. ఇంత భారీ మొత్తం కేవలం 300 సంస్థలకు చెందిన మొండి బకాయిల్ని రద్దు చేసేందుకు కావటం గమనార్హం. దేశానికి చౌకీదార్ గా ఉండే వ్యక్తి అధికారంలో ఉన్నప్పుడు అప్పులు తీసుకొని ఎంతకూ తీర్చని బడాబాబులకు మోడీ నజరానా..

- 2016-17లో బ్యాంకులు రద్దు చేసిన రుణాల మొత్తం రూ.108374 కోట్లు
- 2018లో అక్టోబరు - డిసెంబరు మధ్య మూడు నెలల కాలంలో రద్దు చేసిన రుణాలు రూ.64000 కోట్లు
- 2018లో తొమ్మిది నెలల కాలంలో రద్దు చేసిన రుణాల మొత్తం రూ.156702 కోట్లు
- ఐదేళ్ల మోడీ సర్కారు హయాంలో బ్యాంకులు రద్దు చేసిన రుణాలు మొత్త రూ.5,55,603 కోట్లు
- ఐదేళ్ల వ్యవధిలో నాలుగు వంతుల రుణాల్ని మోడీ సర్కార్ రద్దు చేయటం గమనార్హం.

# టీవీ9 కొత్త అధినేత రామేశ్వరరావు



**రాజధాని వార్తలు, హైదరాబాద్ :** జూపల్లి రామేశ్వర రావు.. మై హోమ్ ఇండస్ట్రీస్ గ్రూప్ అధినేత. తెలుగు రాష్ట్రాల్లో పరిచయం అక్కరలేని పేరు. నిర్మాణ రంగం నుంచి రియల్ ఎస్టేట్, సిమెంట్ తదితర రంగాల్లో ఇప్పిటికే భారీగా విస్తరించిన గ్రూప్ ఇది. చినజీయర్ స్వామికి అత్యంత ప్రియభక్తుడు రామేశ్వరరావు. కొంతకాలంగా మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ రంగాల్లోకి ప్రవేశించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా వార్తా ఛానల్ ప్రారంభించే యోచన చేసినట్లుగా కూడా వార్తలు వచ్చాయి. సుమారు పదివేల కోట్ల నికర ఆస్తులున్న ఆయన.. రాజకీయంగాను పటిష్టంగా ఉండాలంటే వార్తా ఛానల్ దగ్గరిదారి అని భావించారట. ఆ ప్రయత్నంలో భాగంగానే 2015 అక్టోబర్‌లోనే ఆయన మైహోమ్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రయివేటు లిమిటెడ్ పేరుతో ఒక కంపెనీ కూడా ప్రారంభించారు. అయితే సరైన అవకాశం కోసం ఆయన వేచి చూశారని, టీవీ9 ఛానళ్లు అమ్మకానికి ఉన్నాయని తెలిసి, వాటితో భాగస్వామి అవ్వాలని నిర్ణయించుకున్నారట. కేవలం ఛానళ్ల కొనుగోలు కోసమే అలంద మీడియా పేరుతో ఒక కొత్త కంపెనీ ప్రారంభించారు. అందులో వ్యాపార భాగస్వామి అయిన ఎమ్ఈఐఎల్ డైరెక్టర్‌కు చోటు ఇచ్చిన రామేశ్వర రావు స్వయంగా అలంద మీడియా బోర్డులో చేరారు. రూ.500 కోట్లు వెచ్చించి టీవీ9 ఛానళ్లను కొనుగోలు చేయడంలో బ్రాండ్ ఇమేజ్, సంస్థ లాభాల్లో ఉండటం బాగా కలిసొచ్చే అంశం. రెండు తెలుగు రాష్ట్రాల్లోను రామేశ్వర రావుకు చెందిన మైహోమ్ గ్రూప్ కార్యకలాపాలు ఉన్నాయి. ప్రస్తుత, భవిష్యత్తు, వ్యాపార, రాజకీయ అవసరాలకు టీవీ9 వంటి ఛానల్ తోడుంటే, సామాజికంగాను మరింత పలుకుబడి లభిస్తుందని భావించారట. పైగా, ఆయనకు ప్రస్తుత అధికార పార్టీలతోను సత్సంబంధాలు ఉండటం కూడా కలిసి వచ్చిందని అంటారు. దాదాపు అన్ని పెద్ద వ్యాపార సంస్థలు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో మీడియా రంగ ప్రవేశం చేస్తున్నాయి. కొందరు నష్టాలను సైతం లెక్క చేయకుండా కొనసాగుతుంటే, పట్టిందల్లా బంగారవుతున్న రామేశ్వర రావుకు లాభాల్లోనే ఉన్న నెంబర్ 1 స్థానంలోని టీవీ9 ఛానల్ దొరకడం అదృష్టమే..

- ఎండల ఎఫెక్ట్

# 50లక్షల కోళ్ల మృత్యువాత

- ఉత్పత్తి తగ్గుదల
- మేత ధరలకు రెక్కలు
- రైతులు సతమతం

**రాజధాని వార్తలు, అమరావతి :** రాష్ట్రంలో కోళ్ల పరిశ్రమ తీవ్ర సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోంది. అమాంతంగా రెట్టింపైన మేత ధరలతో రైతులు సతమతమవుతున్నారు. ఇదే సమయంలో ఎండలు మితిమీరిపోవడంతో భారీ సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడుతుండుతున్నాయి. ఫణి తుపాను ప్రభావం

ఉత్తర కోస్తాలోని మూడు జిల్లాలు మినహా మిగిలిన పది జిల్లాలలపై అంతగా లేనప్పటికీ.. తేమ లేమితో ఏర్పడిన వాతావరణ పరిస్థితుల చనిపోతున్నాయి. గత ఏడాదిలో కోళ్ల మరణాల శాతం 3 నుంచి 4 శాతం మాత్రమే ఉండగా, తుపాను తర్వాత మారిన వాతావరణంతో ఈ ఏడాది 10 నుంచి 12 శాతానికి చేరుకుంది. రాష్ట్రంలో 50 లక్షల కోళ్ల వరకూ చనిపోయినట్లు తెలుస్తోంది. గుడ్ల కోసం పెంచే లేయర్ జాతి కోళ్లతోపాటు మాంసం కోసం పెంచే బ్రాయిలర్ జాతి రకం కోళ్ల ఎండ వేడిమిని తట్టుకోలేక అల్లాడుతున్నాయి. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా 10 నుంచి 15 శాతం వరకూ గుడ్ల ఉత్పత్తి పడిపోయిందని, రాబోయే రోజుల్లో ఉత్పత్తి మరిత తగ్గిపోతుందని పౌల్ట్రీ నిర్వాహకులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 5.50 కోట్ల లేయర్ రకం కోళ్ల నుంచి రోజుకు. 4.25 కోట్ల గుడ్లు ఉత్పత్తి అవుతున్నాయని చెబుతున్నారు. ఒక్క కృష్ణా, గుంటూరు జిల్లాల్లోనే 1.60 కోట్ల కోళ్లను వివిధ ఫారాల్లో పెంచుతున్నారు. సాధారణంగా మే 20వ తేదీ తర్వాత కాసే ఎండలు, వడగాల్పులు, ఉక్కపోత కారణాల వల్ల కోళ్లు మరణిస్తుంటాయని, ఆ ప్రభావం గుడ్ల ఉత్పత్తిపై చూపిస్తుందంటున్నారు. వేసవిలో కోళ్లను సంరక్షించుకునేందుకు ఫారాలకు పరదాలు ఏర్పాటు చేసి స్ప్రింక్లర్ల సాయంతో తపడం వల్ల కొంత ఉపశమనం ఉంటుందన్నారు. అయితే ఈసారి తుపాను కారణంగా పరిశ్రమలో ముందే సంక్షోభం ఏర్పడిందని రైతులు పేర్కొంటున్నారు. కోళ్ల మేతలో ప్రధానమైన మొక్కజొన్నను వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు చాలా చోట్ల సాగు చేయలేదంటున్నారు. అలాగే పొరుగున్న కర్ణాటకలో కూడా గిట్టుబాటు ధరలు రావడం లేదని రైతులు ఈ పంటను వేయలేదంటున్నారు. దీంతో మొక్కజొన్నకు విపరీతమై డిమాండు ఏర్పడి ధరలు రెండింతలు పెరిగాయంటున్నారు. గతంలో కిలో రూ.13 నుంచి 14లకు లభ్యమయ్యే మొక్క జొన్న ధర ప్రస్తుతం రూ.26ల నుంచి రూ.28లకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. అలాగే నూనె తీసిన సోయాబీన్ కేక్ ధర కిలో రూ.20 నుంచి 22 వరకూ ఉండేదని, అది ప్రస్తుతం రూ.39లకు ఎగబాకినట్లు చెబుతున్నారు. దీంతో కోళ్ల ఫారాల నిర్వహణ భారంగా మారిందని రైతులు వాపోతున్నారు. నిర్వహణ వ్యయం పెరగడం, ఉత్పత్తి తగ్గిపోవడం వల్ల తీవ్రంగా నష్టపోవాల్సి పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన చెందుతున్నారు.

**ఉక్రెయిన్ నుంచి మొక్కజొన్న దిగుమతి**
**ఎన్ఈసీసీ చైర్మన్ కుటుంబరావు**

సంక్షోభంలో కూరుకుపోతున్న పౌల్ట్రీ పరిశ్రమను అదుకోవాలని కేంద్రాన్ని కోరడంతో ఉక్రెయిన్ దేశం నుంచి లక్ష టన్నుల మొక్కజొన్న గింజలను దిగుమతి చేసుకోవడానికి అనుమతిచ్చినట్లు జాతీయ కోడిగుడ్ల సమన్వయ సమితి (ఎన్ఈసీసీ) చైర్మన్ టి.కుటుంబరావు తెలిపారు.



ఈ ప్రక్రియ టెండర్ల దశలో ఉందని, సుమారు నెల రోజుల తర్వాత ఈ గింజలు దేశానికి రావచ్చున్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం పౌల్ట్రీ పరిశ్రమకు మొక్కజొన్నను రాయితీపై అందచేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో మొక్కజొన్న ఉత్పత్తి తగ్గిపోవడం వల్ల ఉత్తరాది రాష్ట్రాల నుంచి గోధుమలను దిగుమతి చేసుకుంటున్నట్లు ఆయన వివరించారు. మొక్కజొన్న లాగే గోధుమలనూ మేతగా వినియోగించవచ్చున్నారు. రాష్ట్రంలో తడిసి పాడైన ధాన్యం గోడౌన్లలో పెద్ద మొత్తంలో ఉందన్నారు. ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి ధాన్యాన్ని కొనుగోలు చేసి మేతగా వినియోగించాలని నిర్ణయించామన్నారు.

# రంజాన్ చాలా ప్రత్యేకం...

**శ్వేతసౌధం ఇఫ్తార్ విందులో ట్రంప్**



**వాషింగ్టన్ :** రంజాన్ మాసం చాలా ప్రత్యేకమైందని, శాంతి, సామరస్యాన్ని ముస్లింలు కోరుకుంటారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఎంతో పవిత్రమైన ఈ మాసంలో ముస్లింలు ఉపవాస దీక్షలు చేస్తారని, ఈ సందర్భంగా శ్వేతసౌధంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసుకున్నామని విచ్చేసిన తమ మంత్రివర్గంలోని ముస్లిం అధికారులు, వివిధ దేశాల దౌత్యవేత్తలనుద్దేశించి ఆయనన్నారు. 'రంజాన్ మాసంలో అందరూ భక్తిశ్రద్ధతలతో ప్రార్థనలు చేస్తారు. ఆధ్యాత్మికంగా దేవుడి స్మరణలో గడిపే మాసమిది. దానధర్మాలు చేస్తూ, కుటుంబాలు, ఇరుగు పొరుగువారితో స్నేహసంబంధాలను పెంపొందించుకునే సమయం ఇది. ఈ సందర్భంగా సమాజం మంరిత చేరువవుతుంది' అని ట్రంప్ అన్నారు. న్యూజిలాండ్, శ్రీలంక, కాలిఫోర్నియా, పిట్స్‌బర్గ్‌లో జరిగిన ఉగ్రదాడులపై విచారం వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. అమెరికాలో ప్రజలు కలిసి కట్టుగా, స్వేచ్ఛగా, భద్రతతో జీవిస్తున్నారని ట్రంప్ తెలిపారు. ప్రతిఏడాది రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఇవ్వడం శ్వేతసౌధంలో ఆనవాయితీ. అధ్యక్షుడు ముస్లింలపై ప్రేమాభిమానాలను ప్రదర్శించినా వాస్తవానికి ఇరాన్‌పై యుద్ధాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే..ఇప్పటికే మధ్య ఆసియాలోని అరబ్బుదేశాలన్నీ అమెరికా యుద్ధోన్మాదానికి బలై విపత్కర పరిస్థితుల్లో చిక్కుకున్నాయి.అనేక దేశాల నుంచి ప్రజలు వలసలు వెళ్లి నానా అగచాట్లకు గురవుతున్నారు.. ఈ పరిస్థితిలో మార్పు వచ్చి శాంతసామరస్యాలతో ప్రపంచం మనగలుగుతుందని ఆశిద్దాం..

# 22న పీఎస్ఎల్వీ సీ46 ప్రయోగం



**రాజధాని వార్తలు, నెల్లూరు :** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరో ప్రయోగానికి సిద్ధమయ్యింది. ఈ నెల 22 ఉదయం 5.57 గంటలకు నెల్లూరు జిల్లా, శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) మొదటి ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్వీ సీ46ను నింగిలోకి పంపనున్నారు. రాడార్ ఇమేజింగ్ ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ అత్యంత శక్తివంతమైన ఉపగ్రహాన్ని భూమికి 555 కిలోమీటర్లు ఎత్తులోని సన్ సింక్రనస్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టనున్నారు. 300 కిలోల బరువైన ఈ ఉపగ్రహంలో ఎక్స్‌బాండ్ సింథటిక్ ఆపార్చర్ రాడార్ అనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించారు. భూమి మీద జరిగే మార్పులను, ప్రకృతి వైపరీత్యాల సమయంలో నాణ్యమైన చిత్రాలను తీసి పంపే సామర్థ్యం ఈ శాటిలైట్ కలిగి వుంది. సైనిక అవసరాలకు ఎక్కువగా ఉపయోగపడనుంది. ఇది రీశాట్ ఉపగ్రహాల సిరీస్‌లో నాలుగవది. ఇప్పటికే రిశాట్-1, రిశాట్-2, స్కాట్‌శాట్-1 అనే మూడు ఉపగ్రహాలు విజయవంతంగా రోదసీలో పనిచేస్తున్నాయి. వీటితో అనుసంధానమై రీశాట్ 2బీ భారత్‌కు అన్నివిధాలా ఉపకరిస్తుందని ఇస్రో శాస్త్రవేత్తలు తెలిపారు.

## చంద్రగిరి నియోజకవర్గంలో మరో రెండు చోట్ల రీపోలింగ్!

**రాజధాని వార్తలు, అమరావతి :** చిత్తూరు జిల్లాలోని చంద్రగిరి నియోజకవర్గంలో ఐదు పోలింగ్ బూత్ లలో రీపోలింగ్ కు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించిన సంగతి తెలిసిందే. నియోజకవర్గంలోని ఎన్ఆర్ కమ్మపల్లె, కమ్మపల్లె, పులివర్తిపల్లె, కొత్త కండ్రిగ, వెంకట్రామపురం గ్రామాల్లో దళితులను ఓటు వేయనివ్వలేదని వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఫిర్యాదుతో ఈసీ తుది నిర్ణయం తీసుకుంది. తాజాగా ఈ జాబితాలో మరో రెండు పోలింగ్ కేంద్రాలను ఈసీ చేర్చింది. ఈ ఐదు గ్రామాలతో పాటు కాలూరు, కుప్పం బాదూరులో రీపోలింగ్ కు ఈసీ ఆదేశించింది. చంద్రగిరిలోని మొత్తం ఏడు గ్రామాలకు రేపు రీపోలింగ్ నిర్వహిస్తమని స్పష్టం చేసింది. చంద్రగిరిలో ఈ గ్రామాల్లో రిగ్గింగ్ జరిగిందని వైసీపీ నేతలు ఆరోపిస్తుండగా, పోలింగ్ జరిగిన 40 రోజుల తర్వాత రీపోలింగ్ నిర్వహించడం ఏంటని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. కేవలం ఏడు గ్రామాలే కాకుండా ఏపీలోని నరసరావుపేట, రాజంపేట, రైల్వే కోడూరు, సత్యవేడు, జమ్మలమడుగు, సత్తెనపల్లి, చంద్రగిరిలోని 19 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## తెనాలిలో "భార్యా భర్తల బ్రేకప్!" లఘుచిత్రం తొలి ప్రదర్శన

(మొదటిపేజీ తరువాయి)

నిర్మించాలని అభిలషించారు. అలాగే దర్శకులు గుమ్మడి ప్రేమ్‌చంద్ గతంలో కూడా మంచి సందేశాత్మక చిత్రాలను తీశారనీ, ఈ చిత్రం మంచి విలువలతో, సందేశాత్మకంగా ఉందనీ కొనియాడుతూ భవిష్యత్తులో దర్శకులు ప్రేమ్‌చంద్ మరిన్ని మంచి ఫీచర్ ఫిలిమ్స్ తీయాలని, ఆయనకు మంచి భవిష్యత్తు ఉందనీ అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. పాపారావు మాట్లాడుతూ ఇదొక మంచి సందేశాత్మక చిత్రం అని మెచ్చుకున్నారు. దర్శకుడు గుమ్మడి ప్రేమ్‌చంద్ మాట్లాడుతూ విపరీతమైన అహాలతో తమ కాపురాలను తామే కూల్చుకుంటున్న దంపతులకు తాను దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఓ పరిష్కారాన్ని సూచిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావలసిన శ్రీమతి సరిత, ఆడిషనల్ ఎస్పీ, సిఐడి, అతిథులుగా రావలసిన డాక్టర్ విజయ భాస్కర్, స్నేహిత - డీ.ఎస్పీ, తెనాలి, వెంకటకృష్ణ, తెనాలి మునిసిపల్ కమిషనర్ వ్యక్తిగత, అధికార విధుల ఒత్తిడి కారణంతో హాజరు కాలేకపోయినా, కార్యక్రమం విజయవంతం కావాలని శు భాకాంక్షలు తెలియజేశారు. వందన సమర్పణతో సభా కార్యక్రమం ముగిసింది.

– వసంత యామిని

# రాజధాని క్లాసిఫైడ్స్


**హోటల్స్**

విజయవాడ
నోవోటెల్
ఫోన్ : 0866 6688999

విజయవాడ
గేట్ వే
ఫోన్ : 0866 6644444

విజయవాడ
సదరన్ గ్రాండ్
ఫోన్ : 0866 6677777

మల్కాపురం
స్వాగత్ మెస్ - ప్యూర్ వెజిటేరియన్
ఫోన్ : 90329 58580

రాయపూడి
కాకతీయ ఫుడ్ కోర్ట్
ఫోన్ 9848021898

**ఇతరములు**

విజయవాడ బెంజ్ సర్కిల్
మీటింగ్ హాల్
ఫోన్ : 76809 94755

తుళ్ళూరు
ఎస్.ఎమ్(స్టైల్ ఫర్ మెన్) టైలర్స్
ఫోన్ : 9440307123

మందడం
ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

వెలగపూడి
సాయి గణేష్ ట్రెడర్స్: నిర్మాణ రంగానికిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : 9640811333

**రెంటల్స్**

రాయపూడి
రాజధాని ప్రాంతం రాయపూడిలో 250 గజముల ఖాళీ స్థలము అద్దెకు కలదు
ఫోన్ : 9440662699

విజయవాడ
విజయవాడ బెంజ్ సెంటర్ దగ్గరలో పార్కింగ్ వసతిగల 1 బెడ్‌రూమ్ ఇల్లు అద్దెకు కావలెను
ఫోన్ : 76809 94755

**హస్పటల్స్**

విజయవాడ
ఆంధ్ర హస్పటల్, డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

విజయవాడ
న్యూఫేస్ కీనిక్ , డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

విజయవాడ
అష్రఫ్ మెటర్నిటీ & ఇ,ఎన్‌టి డా॥ రెహమాన్
ఫోన్: 0866-2475087

**షాప్స్**

తుళ్ళూరు
రేమాండ్స్ టైలర్స్
ఫోన్ : 9492470426

రాయపూడి
వర్షిత ఫోటోస్టాట్
ఫోన్ : 9985853188

తుళ్ళూరు
వైభవ్ డ్రస్సెస్
ఫోన్ : 9848407935

తుళ్ళూరు
రాజా గోల్డ్ కవరింగ్
ఫోన్ : 9581500500

తుళ్ళూరు
శ్రీసాయి జ్యూయలరీ వర్క్స్
ఫోన్ :9247171083

**అమరావతి**

నీరుకొండ
ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ
ఫోన్ : 0863 2343000

ఐనవోలు
విఐటీ యూనవర్సిటీ
ఫోన్ : 0863 2370444


## విద్యార్థులకు వేసవి శిక్షణ



**రాజధాని వార్తలు, తుళ్ళూరు :** గ్రంథాలయ సంస్థ తుళ్ళూరు జన విజ్ఞాన వేదిక తుళ్ళూరు సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో డి.సుబ్బారావు సుభాషితాలు చెప్పింది. పి.అరుణ కుమార్ జె.వివి.లక్ష్యాలు, మనిషి చరిత్ర గురించి వివరించింది. జె.వివి. జిల్లా కార్యదర్శి మరియు ఇంద్రజాల కూడా విద్యార్థులకు రకరకాల పూలు, పాత వార్తా పత్రికలతో రకరకాల టోపీలు వారితో తయారు చేయించి, వేర్వేరు పొడవుల తాళ్ళను సమానం చేయడం, నాణాలు మాయం చేయడం విద్యార్థులకు వివరించి వారిచేత చేయించి మాయలు మంత్రాలు లేవని అంతా సైన్స్ అని విద్యార్థులకు వివరించారు. కోర్సు ప్రిన్సిపాల్ లకుమాదేవి ఇంగ్లీషు గ్రామర్ చెప్పారు. కార్యక్రమములో మండల విద్యాధికారి జి.కోటేశ్వరరావు పాల్గొని వేసవి శిక్షణ చాలా చక్కగా జరుగుతందని కొనియాడారు. కార్యక్రమములో పోటీలు నిర్వహించి యం.ఈ.ఒ గద్దె కోటేశ్వరరావు వారికి బహుమతులు అందచేశారు. గ్రంథాలయాధికారి ఎస్.మల్లికార్జున రావు పర్యవేక్షించారు.
















# మోడీయిజం










**మోడీకి కార్పొరేట్లు మంచి మిత్రులు, ఉన్నతకులాలదే ఈ దేశం అన్నది ఆయన భావన..దళితులు, మైనార్టీలు, గిరిజనులు, ముస్లింలంటే ఆయనకు ఏవగింపు..దేశంలో విభజన, విద్వేష రాజకీయాలతో మళ్లీ.. ప్రధాని కావాలన్నది ఆయన లక్ష్యం. యువతకు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు, పేదల అకౌంట్లలో రూ.15 లక్షలు, రైతులకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల అమలు వంటి గత ఎన్నికల వాగ్దానాలు నీటిమీద రాతలుగా మారగా, పెద్దనోట్ల రద్దుతో దేశప్రజలను తీవ్ర అగచాట్లకు గురిచేశారు. సూక్ష్మ,మధ్యతరగతి పరిశ్రమలు మూతపడ్డాయి. దేశంలో రెండుకోట్ల మంది ఉద్యోగాలు కోల్పోయారు. ఆదరాబాదరాగా జీఎస్టీ అమలు చేసి మధ్యతరగతి ప్రజల నడ్డివిరిచారు. ఆరోగ్య, రైతు బీమాలతో కంపెనీలకు ఆదాయం కల్పించిన ఘనత మోడీదే.. ఏతావాతా తేల్చిచెప్పేదేమంటే చెప్పినవి చేయకుండా, చేసేవి చెప్పకుండా ప్రజలను వంచించడమే మోడీయిజం.**

ప్రగ్యా సింగ్‌పై హత్య, నేరపూరిత కుట్రలు, మతాల మధ్య శతృత్వ ప్రేరేపణల నేరారోపణ లున్నాయి. మోడీ ఆమెను ఎన్నికల్లో దించటం కోర్టు ధిక్కారం, ప్రజాస్వామ్య అవహేళన. "భోపాల్ ఎన్నికల్లో మత యుద్ధం జరుగుతుంది. మత రహితంపై మతం గెలుస్తుంది." అని ప్రగ్యా ప్రకటించడం లౌకితతత్వానికి విఘాతం. ప్రగ్యా 2017లో అనారోగ్య కారణాలతో బెయిల్ పొందారు.జైలులో కూర్చోటానికి సహకరించని అనారోగ్యం ఎన్నికల ప్రచారానికి సహకరిస్తుందా? **ప్రగ్యా అభ్యర్థిత్వాన్ని సమర్థిస్తూ, మోడీ, హిందువులను ఉగ్రవాదులన్నవారికి ప్రజ్ఞ బుద్ధి చెప్పగలరన్నారు. గాడ్సేలు, సావర్కర్లు, అద్వానీ, మోడీ, అమిత్‌షా, మాయా కొదనాని, యోగి, తేజేందర్ సింగ్ బగ్గా, సాక్షి మహారాజ్, ప్రగ్యాలు ఉగ్రవాదులుకారని, ముస్లింలే ఉగ్రవాదులని ఆయన ఉద్దేశం.** నీచమైన,ఘోరమైన నేరాలున్నవారి పార్టీ సభ్యత్వాన్ని రద్దుచేయాలని, వారు ఎన్నికల్లో పోటీ చేయకుండా గట్టి చట్టం చేయాలని సుప్రీంకోర్టు పార్లమెంటుకు సిఫారసు చేసింది. వందల మంది అమాయకుల చావులకు, వేలమంది తీవ్ర గాయాలపాలు కావటానికి బాంబులు పేల్చిన పచ్చి హిందుత్వ మతోన్మాది సాధ్విని మోడీ పోటీకి దింపటం అనైతికం.




రాఫెల్ యుద్ధ విమానాల విచారణ జరుపుతున్నందున తొలగింపుకు గురయ్యారు.

2006, సెప్టెంబరు 8న మహారాష్ట్ర, నాసిక్ జిల్లా మాలెగావ్ మసీదు పరిసరాలలో వరుస బాంబుపేలుళ్ళు జరిగాయి. 40మంది చనిపోగా 125మంది గాయపడ్డారు. బాధితులంతా ముస్లిలే. ఈకేసులో మొదట 9మంది ముస్లింలను నిర్బంధించారు. ఏడేళ్ళ తర్వాత హిందు మతోగ్రవాద సంస్థ అభినవ్ భారత్ సభ్యులు లోకేశ్ శర్మ, ధన్ సింగ్, మనోహర్ సింగ్, రాజేంద్ర చౌధరిలను అరెస్టుచేశారు. మరో మూడేళ్ళకు ముస్లింలు విడుదలయ్యారు. ఢిల్లీ, లాహోర్ మధ్య నడిచే సంఝౌత ఎక్స్‌ప్రెస్‌లో 2007, ఫిబ్రవరి 18న అర్ధరాత్రి హరియాణా, పానిపట్ జిల్లా దివానా స్టేషన్ దగ్గర 2 పెట్టెల్లో బాంబులు పేలాయి. 70 మంది చనిపోగా 50మంది గాయపడ్డారు. ఎక్కువమంది పాకీస్తానీయులే. మిగిలినవారు భారత రైల్వే కార్మికులు. ఈ కేసులో ఆర్ఎస్ఎస్ అనుబంధం హిందూమత గురువు స్వామి అసీమానంద్‌తో సహ 9మంది అభినవ్ భారత్ హిందు మతోగ్రవాదులపై జాతీయ నేర విచారణ సంస్థ (ఎన్ఐఎ) నేర విచారణ జరిపింది. ఈ పేలుళ్ళలో హిందు జాతీయవాద సంస్థలు ఆర్ఎస్ఎస్, అభినవ్ భారత్‌ల హస్తముందని అసీమానంద్ అంగీకరించారు. మాలేగావ్ నిందితులందరూ ఇందులోనూ పాత్రదారులే. ఎన్ఐఎ ప్రత్యేక కోర్టు 2019, మార్చి 20న అసీమానంద్‌తో సహా నిందితులందరినీ వదిలేసింది. 2007, మే 18న హైదరాబాద్ మక్కా మసీదు పేలుళ్ళలో 16మంది చనిపోగా 100 మంది గాయపడ్డారు. ఇదికూడా అభినవ్ భారత్ దుశ్చర్యయే. అసీమానంద్ ప్రధాన నిందితుడు.

2018, ఏప్రిల్ 16న ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు 11మంది నిందితులనూ వదిలేసింది. తీర్పుతర్వాత న్యాయమూర్తి రవీంద్రరెడ్డి రాజీనామా చేశారు. 2007, అక్టోబర్ 11న రాజస్థాన్ అజ్మీర్ దర్గాలో పేలుళ్ళు జరిగాయి. ఇద్దరు చనిపోగా 17మంది గాయపడ్డారు. ఈ కేసులో కూడా ముందు ముస్లింలను అరెస్టు చేయటం విడ్డూరం. 13మంది నిందితుల్లో అధికులు సంఘీయులు, గోధ్రా నరమేధ నిపుణులు. అసీమానంద్ ప్రణాళికా రచయిత. ఇద్దరికి యావజ్జీవం పడింది. అసిమానంద్‌తో పాటు ఏడుగురిని వదిలేశారు. 2008 మే జైపూర్ వరుస పేలుళ్ళలో 63 మంది చనిపోయారు. బెంగుళూరు, అహ్మదాబాద్, ఢిల్లీ పేలుళ్ళలో 10 మంది చనిపోగా 80 మంది గాయపడ్డారు. మాలేగావ్‌లో 9మంది, గుజరాత్ ఆరావళి జిల్లా మొదసలో ఒకరు చనిపోయారు. మాలేగావ్ పేలుళ్ళ పరిశోధన ముంబయి ఉగ్రవాద వ్యతిరేకబృందం (ఎటీఎస్) ముఖ్యాధికారి హేమంత్ కర్కరే అధీనంలో జరిగింది. ప్రగ్యా సింగ్, కల్సంగ్ర, శ్యామ్ భవర్లాల్ సాహులను అరెస్టుచేశారు. 2008 నవంబర్ ముంబయి దాడుల్లో కర్కరే హత్యలో హిందు మతోన్మాదుల హస్తముందని నివేదికలందాయి. 2009 జనవరిలో శ్రీరాం సేవ మాతృసంస్థ హిందుసేవ ముఖ్యులు ప్రమోద్ ముథాలిక్‌ను అరెస్టుచేశారు. ఆయన మాలెగావ్ పేలుళ్ళు హిందువులపై అణచివేతలకు ప్రతీకార చర్య అన్నారు. మోడీ ప్రభుత్వం వ్యవస్థీకృత పక్షపాతంలో పోలీసు, ఎన్ఐఏ, సీబీఐ వంటి విచారణ సంస్థలు, న్యాయస్థానాలు నీరసించాయి. గోవు, లవ్ జిహాద్ ముాకలు, విచారణ విభాగాలు, పోలీసులు కుమ్మక్కయ్యారు. సంఘ్ ఉగ్రవాద




నిందితుల పట్ల మెతక వైఖరి పాటించమని ప్రభుత్వ న్యాయవాదులపై ఒత్తిడి తెచ్చారు. సాక్షులు మాయమౌతారు... మాట మారుస్తారు. రుజువులు, వాదనలు బలహీనపడతాయి. తాడిచెట్టుపై గడ్డి దొరుకుతుంది. హిందూ ఉగ్రవాద నిందితులందరికీ బెయిలు దొరికింది. ఒకరి తర్వాత ఒకరు అందరూ నిర్దోషులుగా వదిలేయబడ్డారు.1947 కశ్మీర్, 1983 సిక్కుల, 1987 హాషింపుర, 1992 బాబ్రీ మసీదు కూల్చివేత తర్వాత, 1997 కాంధమాల్ క్రైస్తవుల, 2002 గోధ్రా, దళిత నరమేధాల్లో సామాన్యులు శిక్షించబడ్డారు. ప్రముఖులు తప్పించబడ్డారు. వీరిలో మోడీ, షా ముఖ్యులు. రేపు ప్రగ్యా ఈ స్థితికి చేరవచ్చు. మోడీ దృష్టిలో గోధ్రాలో తాను చంపించిన 2వేల ముస్లింలు కారుకింద పడిచచ్చిన కుక్కపిల్లలు. వారు తలదాచుకున్న పునరావాస శిబిరాలు శిశూత్పత్తి కార్ఖానాలు.

**5 ఏళ్ల పరిపాలనలో మోడీ పార్లమెంట్‌కు వెళ్లింది 19 రోజులు మాత్రమే.. కాగ 2014 మే నుంచి 2019 ఫిబ్రవరి 22 వరకు ప్రధాని మోడీ 49 సార్లు విదేశీ పర్యటనలు చేశారు.** మోడీ విదేశ పర్యటనలపై ముంబయికి చెందిన అనిల్ గల్గాలి అనే వ్యక్తి ఆర్‌టీఐ ద్వారా ప్రధానమంత్రి కార్యాలయానికి దరఖాస్తు చేసుకున్నారు. దీనికి పీఎంవో సమాధానమిచ్చింది. 2014-15 ఆర్థిక సంవత్సరం నుంచి 2018-19 ఆర్థిక సంవత్సరం వరకు మోడీ, తన మంత్రుల ప్రయాణాలకు మొత్తం రూ.393.58 కోట్లు ఖర్చయినట్లు తెలిపింది. ఇందులో మోడీ, కేబినెట్ మంత్రుల విదేశీ ప్రయాణాల ఖర్చు రూ. 263 కోట్లు కాగా.. దేశీయ ప్రయాణాల కోసం రూ. 48 కోట్లు వెచ్చించినట్లు, సహాయ మంత్రుల విదేశీ ప్రయాణాల కోసం రూ. 29 కోట్లు, స్వదేశీ ప్రయాణాల కోసం రూ. 53 కోట్లు ఖర్చు చేసినట్లు సమాచార హక్కుచట్టంతో తెలిసింది.

– ఖాన్



# సరైన వారు ఎన్నికైతేనే ఎన్నికలకు ప్రాధాన్యం

**రాజధాని వార్తలు, డెస్క్ :** బీబీసీ ఒకసారి అంబేద్కర్‌ను ఎన్నికలు ముఖ్యమా కాదా అని ప్రశ్నించగా.. ఎన్నికలు వాటికవి ముఖ్యం కాదని, ఎన్నికల్లో సరైన వారు ఎన్నికైతేనే వాటికి ప్రాధాన్యం ఉంటుందని అంబేద్కర్ స్పష్టం చేశారు.

సరిగా పాలించని వారిని గద్దె దించేందుకు ఎన్నికలు ప్రజలకు అవకాశం కల్పిస్తాయి కదా అని ప్రశ్నించగా.. "అవును, కానీ ఆ స్పృహ, ఆలోచన ఎవరికి ఉన్నాయి? ఓటింగ్ జరిగేది ప్రభుత్వాలను ఎన్నుకొనేందుకు/మార్చేందుకు. కానీ అవసరమైన చైతన్యం ఎందరికి ఉంది?" అని ఆయన అన్నారు.భారత ఎన్నికల వ్యవస్థలో అభ్యర్థికి ప్రాధాన్యం తక్కువ అని అంబేద్కర్ అభిప్రాయపడ్డారు. అభ్యర్థిని నిర్ణయించడంలో ప్రజలకు పాత్ర లేకుండా పోయిందని కూడా ఆయన చెప్పారు. 'ఉదాహరణకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అప్పటి తమ చిహ్నం జోడెద్దులకు ఓటేయాలని ప్రజలను కోరింది. ఆ పార్టీ తరఫున పోటీ చేస్తోంది గాడిదా? లేక ఓ విద్యావంతుడా?.. అన్నది ఎవరూ ఆలోచించలేదు. జోడెద్దుల గుర్తుకే ఓటేశారు" అని ఆయన చెప్పారు.

భారతదేశంలో ప్రజాస్వామ్యం ఎంతవరకు విజయవంతం అవుతుందన్న ప్రశ్నకు ఆయన స్పందిస్తూ..

"భారత్‌లో ప్రజాస్వామ్యం విజయవంతం కాదు. మౌలిక కారణం ఏంటంటే – ఇక్కడున్న సామాజిక వ్యవస్థ పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి ఏ మాత్రం అనువైనది కాదు" అని అంబేద్కర్ తెలిపారు.భారత సామాజిక వ్యవస్థలో అసమానతలు ఉన్నాయని ఆయన విచారం వ్యక్తంచేశారు. వివక్షతో కూడిన ఈ వ్యవస్థను అంతమొందించాల్సి ఉందన్నారు. శాంతియుత మార్గంలో ఈ వ్యవస్థను అంతమొందించాలంటే సమయం పడుతుందని అంబేద్కర్ చెప్పారు. సామాజిక వ్యవస్థలో సమూల మార్పు కోసం ఎవరో ఒకరు ప్రయత్నం చేయాలని పేర్కొన్నారు.

ప్రధానమంత్రి (జవహర్‌లాల్ నెహ్రూ), ఇతర నాయకులు కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ఎన్నో ప్రసంగాలు చేస్తున్నారు కదా అని బీబీసీ ప్రస్తావించగా, ప్రసంగాలతో ఒరిగేదేమీ లేదని అంబేద్కర్ వ్యాఖ్యానించారు. ప్రసంగాలతో విసుగెత్తిపోయామన్నారు.మాటలకు పరిమితం కాకుండా చేతల్లో చూపాల్సి ఉందని ఆయన స్పష్టం చేశారు. గట్టి చర్యలు చేపట్టాలని తెలిపారు.

'కమ్యూనిజమే ప్రత్యామ్నాయం!'

భారత్‌లో ప్రజాస్వామ్యం విజయవంతం కాకపోతే ప్రత్యామ్నాయం ఏమిటని బీబీసీ ప్రశ్నించగా – అప్పుడు ఏదో రకమైన కమ్యూనిజం లాంటిదే ప్రత్యామ్నాయం అవుతుందని తాను భావిస్తున్నట్లు అంబేద్కర్ చెప్పారు. తన అమెరికా ప్రయాణాన్ని ప్రస్తావిస్తూ.. అమెరికాలో ప్రజాస్వామ్యం విజయవంతమైంది కాబట్టి అక్కడ కమ్యూనిజం ఎప్పటికీ అధికారంలోకి రాకపోవచ్చని అభిప్రాయపడ్డారు.

"భారత్‌లోనూ అలాంటి పరిస్థితులు ఏర్పడేలా చర్యలు చేపట్టవచ్చు కదా?" అని బీబీసీ ప్రశ్నించింది. అందుకు సమాధానం ఇస్తూ.. "అదెలా సాధ్యం? భారత్‌లో అందరికీ భూమి లేదు, వర్షపాతం తక్కువ, ఇతర సమస్యలు కూడా ఉన్నాయి. వీటిని పరిష్కరించకుండా పరిస్థితులను మెరుగుపరచలేం. ప్రస్తుత ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించగలదని నేను అనుకోవడం లేదు" అని అంబేద్కర్ అన్నారు. అయితే కమ్యూనిస్టులు కూడా అదే కులాల రొచ్చులో ఈదుతున్నారు..

– ఖాన్

# జీతం రూపాయే..



**రాజధాని వార్తలు డెస్క్ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఈ ఎన్నికల్లో అన్నీ అనుకూలించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తే..ఒక్క రూపాయి జీతాన్ని తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. ఆయన ఇదే విషయంపై కొంతమంది పార్టీ నేతలు, సన్నిహితుల వద్ద చర్చించినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొనే జగన్ ఈ నిర్ణయం తీసుకోబోతున్నారని సమాచారం.

ఏపీ ఆర్థిక పరిస్థితి ప్రస్తుతం అత్యంత దారుణంగా ఉందని, వచ్చేది ఎవరి ప్రభుత్వమైనా.. ఆర్థిక కష్టాలు, సవాళ్లు తప్పవని చెబుతున్నారు. దీంతో జగన్ ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. ఏపీలో ఆర్థిక పరిస్థితులను సరిదిద్దడానికి ఆ శాఖలో చాలాకాలం పాటు పనిచేసి, పదవీ విరమణ చేసిన కొందరు ఐఏఎస్ అధికారులను సలహాదారుగా నియమించుకోవాలని జగన్ ప్రాథమికంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీనికోసం మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అజెయ్ కల్లం పేరును పరిశీలిస్తున్నట్లు చెబుతున్నారు. రూపాయి జీతం విషయంలో జగన్ తండ్రి వైఎస్ఆర్‌ను ఫాలో అవుతున్నట్లు సమాచారం.

**వివిధ రాష్ట్రాల సీఎంల జీతాలు**

ప్రస్తుతం సీఎంగా చంద్రబాబు దాదాపు రెండున్నర లక్షలు జీతం తీసుకుంటూ, దేశంలో అధిక మొత్తంలో వేతనాలు తీసుకుంటున్న ముఖ్యమంత్రుల జాబితాలో మూడో స్థానంలో ఉన్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్ ఈ విషయంలో మొదటి స్థానంలో ఉన్నారు. ఆయన రూ.4,21,000 తీసుకుంటున్నారు. మొదటి స్థానం కేసీఆర్ ఆక్రమించగా, రెండో స్థానం ఉత్తరాఖండ్ సీఎం నెలకు రూ.2,50,000 జీతం తీసుకుంటున్నారు. మూడో స్థానంలో చంద్రబాబు రూ.2,40,000 తీసుకుంటున్నారు. ఇకపోతే తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత ఒక్కరూపాయి తీసుకుంటుండగా, పశ్చిమ బెంగాల్ దీదీ అసలు అది కూడా పుచ్చుకోవట్లేదు.

– బోస్

# కలవరపెడుతున్న రక్తం కొరత..

- పరీక్షలు, ఎన్నికల ప్రభావం
- అవసరం: 8,500 యూనిట్లు
- నిల్వలు: 5,419 యూనిట్లు
- రోగులకు అసౌకర్యం

**రాజధాని వార్తలు, అమరావతి :** వేసవిలో బ్లడ్ కొరత కలవర పెడుతోంది. రక్తదానంలో విద్యార్థులు ముందుంటారు అయితే మార్చి నుంచి పరీక్షలు, ఎన్నికల నిర్వహణ ఉండటంతో రక్త సేకరణకు ఆటంకంగా మారింది. దీంతో బ్లడ్ బ్యాంకుల్లో అవసరానికి తగిన నిల్వలు కరవయ్యాయి. నిల్వల్లో 3 యూనిట్ల బ్లడ్‌ను అత్యవసర వైద్య సేవల నిమిత్తం ఉంచాలి. రాష్ట్రంలోని 5కోట్ల మంది ప్రజలకు 5లక్షల యూనిట్ల బ్లడ్ అవసరమవుతుంది. 145 బ్లడ్ బ్యాంకుల్లో ప్రతినెలా 8,500 యూనిట్ల బ్లడ్ నిల్వలుండాలి. అందులో 33మదర్ బ్లడ్ బ్యాంకులు, 95 స్టోరీజీ బ్లడ్ బ్యాంకులున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 5,419యూనిట్ల బ్లడ్ అందుబాటులో ఉంది. ఇందులోని 17 యూనిట్ల బ్లడ్ త్వరలో (నిర్దేశించిన తేదీ ముగియడంతో) నిరుపయోగంగా మారనుంది.

**4 జిల్లాల్లో తీవ్ర కొరత**

నెల్లూరు, శ్రీకాకుళం, కడప, ప్రకాశం జిల్లాల్లో రక్తం కొరత తీవ్రంగా ఉంది. కృష్ణాజిల్లాలో ఏబీ నెగిటివ్ బ్లడ్ నిల్వ తక్కువగా ఉంది. ఈ ప్రాంతంలోని బ్లడ్ బ్యాంకులన్నీ డొనేషన్ క్యాంపులపైనే ఆధారపడి ఉన్నాయి. ఇంజినీరింగ్, మెడికల్ తదితర వృత్తి కళాశాలల్లో బ్లడ్ డొనేషన్ క్యాంపుల నమోదుకు ప్రణాళిక విధించినా..ఈ ఏడాది అమలుకు నోచుకోలేదు. శ్రీకాకుళంలో ఇండియన్

**జిల్లాల వారీగా బ్లడ్ బ్యాంకు వివరాలివి**

| జిల్లా | ఏప్లస్ | ఏ- | బి + | బి- | ఏబీ + | ఏబీ- | ఓ+ | ఓ- |
|---|---|---|---|---|---|---|---|---|
| అనంతపురం | 56 | 7 | 103 | 5 | 12 | 3 | 147 | 11 |
| చిత్తూరు | 120 | 13 | 167 | 14 | 59 | 9 | 209 | 24 |
| ఈస్ట్‌గోదావరి | 113 | 9 | 222 | 6 | 47 | 4 | 268 | 19 |
| గుంటూరు | 85 | 17 | 180 | 8 | 66 | 8 | 190 | 26 |
| కడప | 21 | 1 | 60 | 4 | 11 | 1 | 100 | 2 |
| కృష్ణా | 108 | 3 | 169 | 1 | 15 | 0 | 190 | 6 |
| ఈస్ట్‌గోదావరి | 53 | 6 | 100 | 8 | 31 | 1 | 78 | 13 |
| విజయనగరం | 70 | 4 | 76 | 4 | 20 | 0 | 121 | 8 |
| విశాఖపట్నం | 128 | 4 | 185 | 10 | 27 | 2 | 241 | 11 |
| శ్రీకాకుళం | 53 | 1 | 53 | 6 | 10 | 1 | 69 | 13 |
| ప్రకాశం | 66 | 8 | 80 | 4 | 12 | 3 | 92 | 9 |
| నెల్లూరు | 53 | 7 | 34 | 10 | 13 | 1 | 42 | 2 |
| కర్నూలు | 308 | 8 | 140 | 12 | 34 | 6 | 198 | 2 |

రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ ఏడాది లక్షా యూనిట్ల బ్లడ్ డొనేషన్ చేయాలని లక్ష్యంగా నిర్ణయించినా..అమలుకు నోచుకోలేదు. ప్రభుత్వాధికారులు, సిబ్బందికి రెడ్‌క్రాస్ విజ్ఞప్తి చేసినా ఫలితం లేదు. ప్రభుత్వం స్పందించి బ్లడ్ బ్యాంకుల నిల్వల పెంపునకు సహకరించాలి.




Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2019-21, Cell 94406 62699, Email : rajadhanivartalu1@gmail.com